విలేకరులు కావలెను

చట్టం మీ చుట్టం
జాతీయ తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల పక్షం నిలబడే
చట్టం మీ చుట్టం దినపత్రికకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని జిల్లాల
వ్యాప్తంగా విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
9581419999



# చట్టం మీ చుట్టం

జాతీయ తెలుగు దిన పత్రిక


## కవిత కొత్త పార్టీపై కేఏ పాల్ షాకింగ్ కామెంట్స్



(చట్టం) న్యూస్ :కల్వకుంట్ల కవిత కొత్త పార్టీ స్థాపనపై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ ఘాటుగా స్పందించారు. గతంలో కవిత సీఎం పదవిని ఆశించారని, కానీ కేసీఆర్ నిరాకరించడం వల్లే వీరి మధ్య విభేదాలు మొదలయ్యాయని ఆయన పేర్కొన్నారు. కేవలం తన ఆస్తులను కాపాడుకోవడానికే కవిత కొత్త పార్టీ

మిగతా 2వ పేజీలో..

సంపుటి : 14 ● సంచిక : 111 Simultaneously Published from Kurnool AP &TS, Bengaluru, Mumbai, Chennai, Kerala, Patna, Kolkata & Delhi సోమవారం 4 మే 2026 ● పేజీలు : 8 ● వెల 2/-

## నేడు ఎన్నికల ఫలితాలు.. ఐదు రాష్ట్రాల్లో ఎవరిది పైచేయి?




(చట్టం) న్యూస్ :దేశవ్యాప్తంగా సర్వత్రా ఆసక్తి రేకెత్తిస్తున్న ఐదు రాష్ట్రాల (పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ, అస్సాం, పుదుచ్చేరి) అసెంబ్లీ ఎన్నికల ఫలితాలకు కౌంట్‌డౌన్ మొదలైంది. నేడు (మే 4, సోమవారం) ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుంది

**ఫలితాల కంటే ముందే బెట్టింగ్ జోరు**

ఎన్నికల ఫలితాలపై ఉత్కంఠ ఒకవైపు ఉంటే, బెట్టింగ్ బంగారాజుల హడావుడి మరోవైపు కనిపిస్తోంది.

**నయా మార్గం:**

పోలీసుల నిఘా పెరగడంతో బెట్టింగ్ రాయుళ్లు ఐపీఎల్ తరహాలో ప్రత్యేక మొబైల్ యాప్‌ల ద్వారా పందాలు కాస్తున్నారు. ఫోన్ కాల్స్ లేకుండానే యాప్‌ల ద్వారానే ఆర్థిక లావాదేవీలు సాగిస్తూ జాగ్రత్తపడుతున్నారు.

**హాట్ స్పాట్స్:**

ముఖ్యంగా పశ్చిమ బెంగాల్, తమిళనాడు ఫలితాలపై కోట్లలో పందాలు జరుగుతున్నట్లు సమాచారం. గెలిచే పార్టీలు, మెజార్టీ సీట్లు, చివరకు అభ్యర్థుల వారీగా బెట్టింగ్‌లు కాస్తున్నారు.

**కౌంటింగ్ ప్రక్రియ ఇలా..**

**ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం లెక్కింపు సాగనుంది:**

ఉదయం 8:00: మొదట పోస్టల్ బ్యాలెట్లను లెక్కిస్తారు.

ఉదయం 8:30: ఈవీఎం లెక్కింపు ప్రారంభమవుతుంది.

**తొలి ట్రెండ్స్:** ఉదయం 10 గంటల కల్లా ఏ పార్టీ ముందంజలో ఉందో ప్రాథమిక అవగాహన రానుంది.

**తుది ఫలితం:** మధ్యాహ్నం లేదా సాయంత్రం కల్లా పూర్తి స్థాయి ఫలితాలు వెలువడే అవకాశం ఉంది.

**పశ్చిమ బెంగాల్ (294 సీట్లు):** మమతా బెనర్జీ (టీఎంసీ) వర్సెస్ బీజేపీ మధ్య హోరాహోరీ పోరు సాగుతోంది. అయితే బెంగాల్‌లోని ఫాల్తా నియోజకవర్గంలో రిపోలింగ్ కారణంగా ఆ ఒక్క స్థానం ఫలితం మాత్రం మే 24న రానుంది.

**తమిళనాడు (234 సీట్లు):** అధికార డీఎంకే , ప్రతిపక్ష ఏఐఏడీఎంకే తో పాటు నటుడు విజయ్ నేతృత్వంలోని ుఖ పార్టీ ఏ మేరకు ప్రభావం చూపుతుందోనన్న ఉత్కంఠ నెలకొంది.

కేరళ (140 సీట్లు): ఎల్డీఎఫ్ వరుసగా మూడోసారి అధికారం నిలబెట్టుకుంటుందా? లేక యూడీఎఫ్ పుంజుకుంటుందా? అనేది నేడు తేలనుంది.

అస్సాం (126 సీట్లు): బీజేపీ హ్యాట్రిక్ సాధిస్తుందని ఎగ్జిట్ పోల్స్ చెబుతుండగా, కాంగ్రెస్ కూటమి గట్టి నమ్మకంతో ఉంది.

**ఎన్నికల టాప్ 9 ముఖ్యాంశాలు:**

సుప్రీంకోర్టు తీర్పు: కౌంటింగ్ అధికారుల నియామకంపై టీఎంసీ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది.

భద్రత: బెంగాల్‌లో కౌంటింగ్ కోసం

మిగతా 2వ పేజీలో..

# ప్రభుత్వాల్లో లోపించిన ఆర్థిక క్రమశిక్షణ!



తెలుగు రాష్ట్రాల్లో ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉంది. ఉద్యోగుల బకాయిలను చెల్లించలేని దుస్థితిలో తెలంగాణ ప్రభుత్వం ఉంది. ఎపిలో కిందామీదా పడి కేంద్రం నుంచి కొన్ని గ్రాంటలు తెచ్చుకుని సర్దుకుంటున్నారు. ఎన్‌డిఎలో చంద్రబాబు కీలకం కావడంతో ఇప్పుడు కేంద్రం ఆయన పాదాక్రాంతం అవుతోంది. చంద్రబాబును కేంద్రమంత్రులు పొగిడేస్తున్నారు. పథకాలకు సంబంధించి నిధులను ఆగమేఘాల మీద విడుదల చేస్తున్నారు. అయినా ఆర్థిక క్రమశిక్షణ ఇరు రాష్ట్రాల్లో కనిపించడం లేదు. తెలంగాణ ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క లెక్కలు సరిగా వేయడం లేదు. దుబారా ఖర్చులకు విదల్చడం తప్ప, అసలు వ్యవహారాల్లో పెద్దగా పట్టించుకోవడం లేదు. పెన్షనర్లు, ఉద్యోగులకే 8వేల కోట్ల బకాయలు ఉన్నాయంటే ఎంత దౌర్భాగ్యంగా ప్రభుత్వం నడుస్తుందో చెప్పవచ్చు. ఈ మధ్యే వేయికోట్లు విడుదల చేశారు. ఇకనుంచి నెలనెలా వేయికోట్లు విడుదల చేస్తామని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. అయితే ఉద్యోగులకు వారికి చెల్లించాల్సిన మొత్తాలను చెల్లించకుండా పోవడం దారుణం. అది గత కెసిఆర్ ప్రభుత్వమైనా, ఇప్పుడున్న రేవంత్ ప్రభుత్వమైనా వైఫల్యంగానే చూడాలి. జీతాలు 1వ తారీఖున వేస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం మరింత అసమర్థతగా చూడాలి. దుబారా ఖర్చులు, దుబారా పథకాలు, హెలికాప్టర్ తిరుగుళ్లు మాత్రం ఆగడం లేదు. అందుకే ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల విషయంలో ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం రెండున్నరేళ్లుగా నాన్చివేత ధోరణి కొనసాగించింది. ఆర్థికంగా భారం పడని సమస్యలు కూడా పరిష్కారానికి నోచుకోకపోవడంతో ఉద్యోగుల్లో అసంతృప్తి పేరుకుపోతోంది. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం జిల్లాల్లో కలెక్టర్లు, రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమావేశమై ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాల్సి ఉండగా వారూ పట్టించుకోవడం లేదు. ప్రభుత్వ యంత్రాంగంలో జవాబుదారీతనం లోపించడంవల్ల ఇలా జరుగుతోందని అనుకోవాలి. అధికార యంత్రాంగంలో బాధ్యతా రాహిత్యం వారసత్వంగా కొనసాగుతోంది. ఇకపోతే ఉద్యోగులు కూడా లంచాలకు మరిగారు. చిన్నపనికి కూడా లంచం లేనిదే ఫైలు ముట్టడం లేదు. అంతెందుకు మాట్లాడడం లేదు. పంచాయితీల్లో వేయి తడవనిదే మాట్లాడడం లేదంటే అవినీతి ఎంతగా పెరిగిందో చూడవచ్చు. జిల్లాలు పెరిగితే కలెక్టర్లకు పనులు సులువవుతాయని అనుకున్నారు. కానీ అసలు కలెక్టర్లు తమ క్షేత్ర పరిధిలో పర్యవేక్షించడం మానేశారు. గ్రామస్థాయిలో ఉద్యోగులపై అజమాయిషీ కనిపించడం లేదు. ఫలితంగా సమస్యలు పేరుకుపోవడమే కాకుండా కొత్త సమస్యలు తరుముకు వస్తున్నాయి. దీనికితోడు మంత్రుల్లో కూడా బాధ్యత కనిపించడం లేదు. ఎవరు కూడా సమస్యను పరిష్కరించాలన్న చొరవ చూపడం లేదు. ఆర్థికమంత్రి భట్టి చొరవ చూపి ఉంటే ఉద్యోగుల బకాయిలు ఇలా పేరుకు పోయేవి కావు. ఎంతసేపు ఆరు గ్యారెంటీలను అమలు చేశాం..మాది ప్రజాప్రభుత్వం అంటూ పోజులు ఇవ్వడం తప్ప

మిగతా 2వ పేజీలో..

## 'శాంతి ప్రణాళిక' సమర్పించిన ఇరాన్.. ట్రంప్ రియాక్షన్ ఏంటి?



మధ్యప్రాచ్యంలో నెలకొన్న యుద్ధ వాతావరణానికి ముగింపు పలికే దిశగా ఇరాన్ కీలక అడుగు వేసింది. పాకిస్థాన్ మధ్యవర్తిత్వం ద్వారా అమెరికాకు 14 అంశాలతో కూడిన సమగ్ర శాంతి ప్రణాళికను ఇరాన్ సమర్పించింది.

**ఇరాన్ ప్రతిపాదనలో ముఖ్య అంశాలు:**

తస్నీమ్ వార్తా సంస్థ కథనం ప్రకారం, ఇరాన్ తన ప్లాన్‌లో పలు కీలక డిమాండ్లను ఉంచింది:

శాశ్వత కాల్పుల విరమణ: తాత్కాలిక విరామం కాకుండా, కేవలం 30 రోజుల్లోనే శాశ్వతంగా యుద్ధానికి ముగింపు పలకాలని ఇరాన్ కోరింది.

సైనిక ఉపసంహరణ: ఇరాన్ పరిసర ప్రాంతాల నుండి అమెరికా తన బలగాలను ఉపసంహరించుకోవాలని, భవిష్యత్తులో తమపై ఎలాంటి దాడులు జరగవని భద్రతా హామీ ఇవ్వాలని డిమాండ్ చేసింది.

ఆర్థిక ఆంక్షల ఎత్తివేత: ఇరాన్‌పై ఉన్న అన్ని అంతర్జాతీయ ఆంక్షలను పూర్తిగా తొలగించడంతో పాటు, విదేశాల్లో స్తంభింపజేసిన ఇరాన్ ఆస్తులను విడుదల చేయాలని కోరింది.

హోర్ముజ్ జలసంధి: అంతర్జాతీయ చమురు రవాణాకు కీలకమైన హోర్ముజ్ జలసంధి భద్రత కోసం కొత్త నిర్వహణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది. బంతి ఇప్పుడు అమెరికా కోర్టులోనే: కాజెం

మిగతా 2వ పేజీలో..

## సామాన్యుడికి ఇంధన సెగ.. పెట్రోల్, డీజిల్ ధరలు భారీగా పెరిగే అవకాశం?



(చట్టం) న్యూస్ :హార్మూజ్ జలసంధి గుండా చమురు నౌకల రాకపోకలు నిలిచిపోవడంతో అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు ఈ వారం భారీగా పెరిగాయి. ఒక దశలో బ్యారెల్ చమురు ధర 126 డాలర్ల గరిష్ఠ స్థాయికి చేరుకుంది. ప్రస్తుతం ధరలు స్వల్పంగా తగ్గినప్పటికీ, ఇంకా 110 డాలర్ల పైనే కొనసాగుతున్నాయి. అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధం ప్రారంభమై రెండు నెలలు దాటడం అంతర్జాతీయ ఇంధన సరఫరాపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది.

మన దేశంలో వివిధ కారణాల వల్ల ఇప్పటి వరకు పెట్రోల్, డీజిల్ ధరల్లో మార్పు రాలేదు. అయితే, సమీప భవిష్యత్తులో ధరల పెంపును తోసిపుచ్చలేమని ప్రభుత్వ వర్గాలు సంకేతాలిస్తున్నాయి. ఇప్పటికే కమర్షియల్ గ్యాస్ సిలిండర్, పారిశ్రామిక

మిగతా 2వ పేజీలో..

## కొండెక్కిన చికెన్ ధరలు.. ఎంత ఉందంటే !!



(చట్టం) న్యూస్ :తెలుగు రాష్ట్రాల్లో చికెన్ ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. వేసవి తీవ్రత దృష్ట్యా ఉష్ణోగ్రతలు భారీగా పెరగడంతో కోళ్ల ఫారాల్లో కోళ్లు పెద్ద సంఖ్యలో మృత్యువాత పడుతున్నాయి. దీనివల్ల మార్కెట్‌కు కోళ్ల సరఫరా గణనీయంగా తగ్గింది. డిమాండ్‌కు తగ్గట్టుగా ఉత్పత్తి లేకపోవడంతో వ్యాపారులు ధరలను భారీగా పెంచేశారు. గత వారంతో పోలిస్తే కేజీ చికెన్‌పై దాదాపు రూ. 20 నుండి రూ. 40 వరకు అదనపు భారం పడింది. ఎండల తీవ్రత తగ్గే వరకు ఈ పరిస్థితి ఇలాగే ఉండే అవకాశం ఉందని పౌల్ట్రీ యజమానులు అభిప్రాయపడుతున్నారు.

**ప్రాంతాల వారీగా ధరల వ్యత్యాసం**

ఆంధ్రప్రదేశ్ మరియు

మిగతా 2వ పేజీలో..

## లెబనాన్‌పై విరుచుకుపడ్డ ఇజ్రాయెల్.. కాల్పుల విరమణ ఉన్నా తగ్గని దాడులు



(చట్టం) న్యూస్ :దక్షిణ లెబనాన్‌లో ఇజ్రాయెల్ సైన్యం మరోసారి భీభత్సం సృష్టించింది. ఇరు పక్షాల మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం అత్యంత బలహీనంగా మారిన నేపథ్యంలో, శనివారం ఇజ్రాయెల్ వైమానిక దాడులు తీవ్రతరం చేసింది.

**హిజ్బుల్లా లక్ష్యాలే టార్గెట్**

ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ విడుదల చేసిన ప్రకటన ప్రకారం, శనివారం ఒక్కరోజే దక్షిణ లెబనాన్‌లోని హిజ్బుల్లాకు చెందిన 70 సైనిక నిర్మాణాలు, సుమారు 50 మౌలిక సదుపాయాల కేంద్రాలను ధ్వంసం చేసినట్లు తెలిపింది. కాల్పుల విరమణ నిబంధనలను హిజ్బుల్లా

మిగతా 2వ పేజీలో..

## ఏపీలో పలుచోట్ల దంచికొడుతున్న భారీ వర్షాలు



బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ద్రోణి కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఆదివారం ఉదయం నుండే రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో

మిగతా 2వ పేజీలో..

## మామిడి పండ్లు తింటే వేడి చేస్తుందా? అసలు నిజం ఏమిటి



2లో..

# ప్రభుత్వాల్లో లోపించిన ఆర్థిక క్రమశిక్షణ !

మొదటి పేజి తరువాయి..
ఏమీ చేయడం లేదు. అంతెందుకు జర్నలిస్టుల అక్రిడేషన్ల సమస్యకూడా రెండున్నరేళ్లు అయినా సక్రమంగా పరిష్కరించలేకపోయరు. అసమర్థ మంత్రులు, అధికారుల వల్లనే పరిస్థితి మరింత అయోమయంగా మారింది. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు కొండల్లా పేరుకుపోతున్నా, రెండున్నరేళ్లుగా డిప్యూటి సిఎం భట్టి నోరు మెదపలేదు. ఆర్థికశాఖ చూస్తున్న ఆయన దీనిపై దృష్టి పెట్టలేదు. బకాయిలు అందక పలువురు పెన్షనర్లు న్యాయస్థానం తలుపు తట్టడం, ప్రభుత్వానికి కోర్టు అక్షింతలు వేయడం జరిగినా తక్షణంగా సమస్యను పరిష్కరించలేక పోయారు. అందుకు కారణం లేకపోలేదు. ఉన్న డబ్బులు పందేరాలకు సరిపోతోంది. కొత్త పథకాలతో ప్రజలను బురిడీ కొట్టించేందుకు తయారవుతున్నారు. కమిషన్ల లేనిదే బిల్లులు పాస్ కావడం లేదని లోకం కోడై కూస్తున్నా మేల్కోవడం లేదు. నిజానికి పెన్షన్లు ఆపడం, బకాయిలు చెల్లించకపోవడం అన్నది కెసిఆర్ హయాంలోనే పెద్ద ఎత్తున జరిగింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అదే అమలు చేయడంతో బకాయిలు కొండల్లా పేరుకు పోయాయి. బకాయిల చెల్లింపు అనేది ప్రభుత్వం బాధ్యత. నిధుల కొరత అని ఈ బాధ్యత నుంచి తప్పించుకోలేరు. తెలంగాణ ప్రభుత్వమే కాదు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఆర్థిక సంక్షోభంలోనే ఉంది. మిగతా రాష్ట్రాలు కూడా ఈ జాబితాలో చేరబోతున్నాయి. ఇందుకు ఉచిత పథకాలు తెల్ల ఏనుగుల్లా సవారీ చేస్తున్నాయని గుర్తించడం లేదు. ప్రభుత్వాలు అప్పుల ఊబిలో కూరుకుపోవడానికి రాజకీయ పార్టీల ఉచిత పథకాల తీరే కారణం. ఇందులో ఎటువంటి మొహమాటం అక్కర్లేదు. వివిధ స్థాయిలలో నిర్లక్ష్యం ప్రవేశించడంతో జవాబుదారీ తనం లోపించింది. సమస్య ఏదైనా దాన్ని పరిష్కరించాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిదే. ఆయన కిందిస్థాయిలో ఏం జరుగుతందో తెలుసుకోవడం లేదు. ప్రభుత్వంపై పట్టు సాధించలేక పోతున్నారు. దీనికితోడు కాంగ్రెస్‌లో సొంత నిర్ణయాలు తీసుకునే వెసలుబాటు ఉండదు. మొత్తంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సమస్యల ఊబిలో చిక్కుకుపోతోంది. ఆర్థిక కష్టాలు ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. అలవిగాని హామీల అమలుకు ప్రయత్నించి, అది సాధ్యం కాక ప్రభుత్వం చతికిలపడుతోంది. రైతుబంధు వంటి పథకాన్ని కూడా విడతల వారీగా అమలు చేయాల్సిన దుస్తితి కొనితెచ్చుకున్నారు. అప్పులు చేయడం, వడ్డీలకు చెల్లించడం నిత్యకృత్యంగా మారింది. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకే ఎనిమిది వేల కోట్లకు పైగా చెల్లించాల్సి ఉందంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. బిల్లుల చెల్లింపులో ప్రాధాన్యాలు పాటించకపోవడం,రాజకీయ పలుకుబడిని బట్టి చెల్లింపులు చేయడం వల్ల వివిధ వర్గాల ప్రజల్లో అసంతృప్తి నెలకొంటోంది. చిన్నచిన్న సమస్యలను కూడా పరిష్కరించలేకుండా, అభివృద్ధి పనులు చేయకుండా మళ్లీ అధికారంలోకి వస్తామని హుంకరిస్తే..ప్రజలు ఆదరించాలని గుర్తించాలి. అధికారం అన్నది ప్రజల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి ఉందని గుర్తించి మసలుకుంటే మంచిది.

# లెబనాన్‌పై విరుచుకుపడ్డ ఇజ్రాయెల్.. కాల్పుల విరమణ ఉన్నా తగ్గని దాడులు

మొదటి పేజి తరువాయి..
ఉల్లంఘిస్తోందని, దానికి ప్రతిస్పందనగానే ఈ దాడులు నిర్వహిస్తున్నామని ఇజ్రాయెల్ స్పష్టం చేసింది.

**ప్రాణనష్టం మరియు తరలింపు ఆదేశాలు**

లెబనాన్ అధికారిక వార్తా సంస్థ కథనం ప్రకారం.. టైర్ జిల్లాలోని సమ్మయ్యే అనే పట్టణంలో ముగ్గురు వ్యక్తులు మరణించారు. దాడులు ప్రారంభించడానికి ముందే ఇజ్రాయెల్ తొమ్మిది గ్రామాల ప్రజలకు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని హెచ్చరికలు జారీ చేసింది. మరోవైపు, హిజ్బుల్లా కూడా ఇజ్రాయెల్ దాడులకు ప్రతిగా సరిహద్దుల్లోని ఇజ్రాయెల్ బలగాలను లక్ష్యం చేసుకుని రాకెట్లతో విరుచుకుపడింది.

**కొనసాగుతున్న ఉద్రిక్తతలు**

ఏప్రిల్ 17న కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం ప్రకారం రెండు దేశాల మధ్య శాంతి నెలకొంటుందని భావించినా, క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి.

లెబనాన్ సైన్యం -- అమెరికా జనరల్ భేటీ: లెబనాన్ ఆర్మీ చీఫ్ రోడాల్ఫ్ హైకల్ శనివారం అమెరికా జనరల్ జోసెఫ్ క్లియర్‌ఫీల్డ్‌తో సమావేశమయ్యారు. 2024 నాటి శాంతి ఒప్పందం అమలుపై ఈ ఐదుగురు సభ్యుల కమిటీ పర్యవేక్షణ పెంచడంపై వారు చర్చించారు.

యుద్ధ తీవ్రత: మార్చి 2న ప్రారంభమైన ఈ యుద్ధంలో ఇప్పటివరకు లెబనాన్‌లో 2,600 మందికి పైగా మరణించగా, 10 లక్షల మందికి పైగా నిరాశ్రయులయ్యారు.

# ఏపీలో పలుచోట్ల దంచికొడుతున్న భారీ వర్షాలు

మొదటి పేజి తరువాయి..
మేఘాలు కమ్ముకున్నాయి. ముఖ్యంగా ఉత్తరాంధ్ర జిల్లాలైన శ్రీకాకుళం, విజయనగరం అలాగే అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఒక మోస్తరు వర్షం మొదలైంది. వాతావరణం చల్లబడటంతో ఎండ వేడి నుండి ప్రజలకు ఉపశమనం లభించినా ప్రయాణాలకు ఆటంకం కలిగింది.

**ఈ ప్రాంతాల్లో పిడుగుల హెచ్చరిక**

అనకాపల్లి, కాకినాడ సహా కోనసీమ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. తూర్పుగోదావరి, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వానలు పడుతున్నాయి. పిడుగులు పడే అవకాశం ఎక్కువగా ఉందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. పొలాల్లో పనిచేసే వారు, గొర్రెల కాపరులు చెట్ల కింద ఉండవద్దని సూచించారు. వర్షం పడే సమయంలో బయటకు రాకపోవడం ఉత్తమమని అధికారులు తెలిపారు.

**ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

తీర ప్రాంతాల్లో గాలుల తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరికలు జారీ చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. విద్యుత్ స్తంభాలు, పాత గోడలకు దూరంగా ఉండటం మంచిది. అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు పెట్టుకోవద్దని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. వర్షం తగ్గే వరకు సురక్షిత ప్రాంతాల్లోనే ఉండాలని ప్రభుత్వం కోరింది.

# కొండెక్కిన చికెన్ ధరలు.. ఎంత ఉందంటే !!

మొదటి పేజి తరువాయి..
తెలంగాణలోని వివిధ నగరాల్లో ధరలు భిన్నంగా ఉన్నాయి. ఏపీలోని శ్రీకాకుళం, పిఠాపురం వంటి ప్రాంతాల్లో చికెన్ ధర కేజీ రూ. 300 మార్కును తాకింది. అల్లూరి సీతారామరాజు జిల్లా, గుంటూరు, రాజమండ్రి వంటి నగరాల్లో రూ. 270 వరకు విక్రయిస్తున్నారు. ఇక తెలంగాణ విషయానికొస్తే, హైదరాబాద్‌తో పాటు ప్రధాన జిల్లాల్లో ప్రాంతాన్ని బట్టి రూ. 260 నుండి రూ. 280 మధ్య ధరలు పలుకుతున్నాయి. స్కిన్‌లెస్ చికెన్ ధరలు కొన్ని చోట్ల ఇంకా ఎక్కువగా ఉండటంతో వినియోగదారులు బెంబేలెత్తిపోతున్నారు.

**సామాన్యుడిపై భారము**

ధరలు విపరీతంగా పెరగడంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు చికెన్ కొనాలంటేనే వెనకాడుతున్నారు. ధరల పెరుగుదల ప్రభావం విక్రయాలపై స్పష్టంగా కనిపిస్తోంది. సాధారణంగా ఆదివారాల్లో కిటకిటలాడే చికెన్ సెంటర్లు, ఇప్పుడు ధరల దెబ్బకు వెలవెలబోతున్నాయి. కేజీ కొనేవారు అరకేజీతో సరిపెట్టుకుంటున్నారు. మరోవైపు, కోళ్ల మేత ధరలు పెరగడం, రవాణా ఖర్చులు అధికమవ్వడం కూడా ఈ ధరల పెరుగుదలకు పరోక్ష కారణాలుగా మారుతున్నాయి. వేసవి గడిస్తే తప్ప చికెన్ ధరలు మళ్లీ సాధారణ స్థితికి వచ్చేలా లేవు.

# ధర్మాపురి నియోజకవర్గం ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతులకు ప్రభుత్వం ద్వారా అవగాహన సదస్సు


**వెల్గటూర్ మే 03 (చట్టం):** ఉద్యాన శాఖ అధికారి అర్చన, జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గ రైతు సోదరులకు మిత్రులకు నమస్కారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ధర్మపురి నియోజకవర్గం) ధర్మపురి, బుగ్గారం, గొల్లపల్లి,వెల్గటూర్,ఎండపల్లి మరియు పెగడపల్లి రైతులకు కూరగాయల సాగు, ఆయిల్ పామ్ పంట సాగు ఇతర ఉద్యాన పంటలు సాగు మరియు వివిధ ప్రభుత్వ పథకాలపై అధికారులు, శాస్త్రవేత్తలచే నియోజకవర్గ స్థాయి సమావేశం తేది. 5-05-2026 మంగళవారం రోజున ధర్మపురి (మాతృశ్రీ ఫంక్షన్ హాల్ )ా/ినందు నిర్వహించబడును. కావున ఆసక్తి గల ఉద్యాన రైతులు ఉదయం 9 గంటల నుండి 12.30 గంటల వరకు పాల్గొనగలరని ఆహ్వానిస్తున్నాము. దీనిలో భాగంగా 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఎవరైనా రైతులు ఉద్యాన పథకాలకు మరియు డ్రిప్, స్ప్రింక్లర్స్ కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే 1)పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్, 2) బ్యాంక్ ఖాతా జిరాక్స్, 3)ఆధార్ కార్డు జిరాక్స్, 4)పాస్పోర్ట్ సైజ్ ఫోటో జత చేసి దరఖాస్తు తీసుకు రాగలరు. ఈ కార్యక్రమంలో రైతులు రాగలరు ఉద్యాన శాఖ అధికారి అర్చన,



-------

# మామిడి పండ్లు తింటే వేడి చేస్తుందా? అసలు నిజం ఏమిటీ

వేసవి కాలం రాగానే అందరికీ ముందుగా గుర్తొచ్చేది తియ్యని మామిడి పండు. దీని రుచి అమోఘం కావడంతో చాలా మంది ఎక్కువగా తింటుంటారు. అయితే మామిడి పండ్లు తింటే శరీరంలో వేడి పెరుగుతుందని పెద్దలు చెబుతుంటారు. ఇందులో కొంత నిజం ఉంది. మామిడిలో ఉండే సహజ చక్కెరలను మన శరీరం అరిగించుకునే క్రమంలో ఎక్కువ శక్తిని విడుదల చేస్తుంది. దీనినే థర్మోజెనిక్ ప్రభావం అంటారు. ఫలితంగా జీవక్రియ వేగవంతమై ఒంట్లో కాస్త వేడి పుడుతుంది. అందుకే పరిమితికి మించి తిన్నప్పుడు కొందరిలో మొటిమలు లేదా వేడి పొక్కులు వచ్చే అవకాశం ఉంటుంది.



**అతిగా తింటే కలిగే అనారోగ్య సమస్యలు**

చక్కెర స్థాయిలు: మామిడిలో గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువ ఉండటం వల్ల రక్తంలో షుగర్ లెవల్స్ త్వరగా పెరుగుతాయి.

జీర్ణక్రియ: అధిక పీచు పదార్థం వల్ల కొందరికి విరేచనాలు లేదా కడుపు ఉబ్బరం లాంటి సమస్యలు రావచ్చు.

బరువు పెరగడం: ఇందులో కేలరీలు ఎక్కువగా ఉండటం వల్ల డైటింగ్ చేసే వారు జాగ్రత్తగా ఉండాలి.

చర్మ అలర్జీలు: కృత్రిమంగా పండించిన పండ్ల వల్ల చర్మంపై దద్దుర్లు లేదా పెదవుల వద్ద వాపు రావచ్చు.

**ఆరోగ్యంగా తినడానికి చిట్కాలు**

పండ్ల రాజు మామిడిని ఇష్టంగా తినేవారు ఈ జాగ్రత్తలు పాటిస్తే ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. మామిడి పండ్లను మార్కెట్ నుండి తెచ్చిన తర్వాత కనీసం ఒక గంట పాటు చల్లని నీటిలో నానబెట్టాలి. ఇలా చేయడం వల్ల పండులోని సహజ వేడి తగ్గి చలువ చేస్తుంది. పండ్లను బాగా కడిగి తొక్క తీసి తినడం వల్ల అలర్జీల నుంచి తప్పించుకోవచ్చు. పగటిపూట స్నాక్ లాగా తీసుకుంటే జీర్ణం అవ్వడానికి సులభంగా ఉంటుంది. రాత్రి పడుకునే ముందు తినడం కంటే ఉదయం లేదా మధ్యాహ్నం తీసుకోవడమే మంచి పద్ధతి.

**డాక్టర్ల సలహాలు, సూచనలు**

వేసవిలో ఆరోగ్యంగా ఉండాలంటే రోజుకు ఒకటి లేదా రెండు మామిడి ముక్కలు తీసుకోవడం సరిపోతుంది. అతిగా తినడం వల్ల కలిగే నష్టాల కంటే మితంగా తినడం వల్ల విటమిన్-ఏ, విటమిన్-సి వంటి పోషకాలు శరీరానికి అందుతాయి. ముఖ్యంగా డయాబెటిస్ ఉన్నవారు డాక్టర్ సలహా తీసుకున్న తర్వాతే పండ్లను తినాలి. అలాగే రసాయనాలతో పండించిన పండ్లకు దూరంగా ఉండండి. కాడ భాగంలో వచ్చే జిగురు చర్మానికి తగలకుండా చూసుకోవడం మంచిది. సరైన పద్ధతిలో తింటే మామిడి పండు ఆరోగ్యానికి ఒక వరం లాంటిది.

# సామాన్యుడికి ఇంధన సెగ.. పెట్రోల్, డీజిల్ ధరలు భారీగా పెరిగే అవకాశం?

మొదటి పేజి తరువాయి..
డీజిల్, విమాన ఇంధనం, ధరలు పెరిగాయి. సాధారణ వినియోగదారులు వాడే పెట్రోల్, డీజిల్ ధరలు కూడా త్వరలోనే పెరిగే ఆస్కారం ఉంది.

**ఎన్నికల తదనంతర ప్రభావం?**

వివిధ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు ఇటీవలే ముగిసిన నేపథ్యంలో, ఇప్పుడు చమురు కంపెనీలు ధరల భారాన్ని వినియోగదారులపై మోపే అవకాశం ఉందని భావిస్తున్నారు. అంతర్జాతీయ ధరలకు అనుగుణంగా దేశీయంగా లీటరు పెట్రోల్ లేదా డీజిల్ ధర సుమారు రూ. 25 నుండి రూ. 28 వరకు పెరగవచ్చని ప్రాథమిక అంచనా

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ స్పందన

ప్రస్తుతానికి పెట్రోల్, డీజిల్, గృహ అవసరాలకు వాడే ఎల్పీజీ ధరలను పెంచలేదని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. అయితే, అంతర్జాతీయ ఉద్రిక్తతలు కొనసాగితే చమురు సంస్థలు నష్టాలను తగ్గించుకోవడానికి ధరల పెంపు వైపు మొగ్గు చూపే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. ఇది సామాన్య ప్రజల జీవన ప్రమాణాలపై మరియు రవాణా రంగంపై తీవ్ర ప్రభావాన్ని చూపే అవకాశం ఉంది.

# పాత్రికేయులపై దాడి అమానుషం



**నార్పల మే 3, (చట్టం) న్యూస్ :** మనం విలేకరి లక్ష్మీనారాయణపై గీతం ప్రిన్సిపాల్ మనీషా నాయర్ అమానుషంగా దాడి చేసి కాళ్లు మొక్కించుకోవడం అమానుష చర్యగా నార్పల మండల మనం విలేకరి షేక్ దాదా వలి పేర్కొన్నారు. వార్త కథనంలో లోపాలుంటే చట్ట ప్రకారం నడుచుకోవాలని, అలాకాకుండా పాత్రికేయుని ఇంటికి వెళ్లి తన భార్య పిల్లల ముందు అమానుషంగా దాడి చేయడం అనాగరిక చర్యగా అభివర్ణించారు. గీతం ప్రిన్సిపాల్ మనీషా నాయర్ పై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని,ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె ఎక్కడున్నా వెంటనే యంత్రాంగం అరెస్టు చేయాలని మనం విలేకరి దాదా వలి డిమాండ్ చేశారు.

# మేలైన పంట దిగుబడులకు రైతులకు అవగాహన సదస్సు.


**వ్యవసాయ అధికారి బి వెంకన్న.**



**మహబూబాబాద్ జిల్లా కేసముద్రం/ మే/ 03 చట్టం న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక ,99 రోజుల ప్రణాళిక లో భాగంగా నేడు నిర్వహించనున్న కేసముద్రం "రైతు వారోత్సవం కార్యక్రమం" కేసముద్రం లోని రైతు వేదిక కార్యాలయంలో నిర్వహించబడునని మండల వ్యవసాయ అధికారి బి వెంకన్న తెలిపినారు.రైతు వేదిక కార్యాలయం ఉదయం 8:30 లకు అవగాహన కల్పించబడును అని నేల ఆరోగ్య పరిరక్షణ సమతుల ఎరువుల వినియోగ .సహజవ్యయం నాణ్యమైన విత్తనాల వినియోగం పంట రుణాలు. వ్యవసాయ యాంత్రీకరణ వంటి అంశాలపై రైతులకు శాస్త్రీయ పద్ధతుల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించబడును. కావున రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని వ్యవసాయ శాఖ వారు అందించే సలహాలు సూచనలు అందిపుచ్చుకుని ,మెరుగైన దిగుబడులు సాధిస్తారని తెలిపారు.

# పిడుగు పాటుతో మూడు కాడెడ్లు మృతి కన్నీరు మున్నిరైన రైతు.

**రూ. 5 లక్షలు నష్ట పోయిన రైతు**



**మహబూబాబాద్ జిల్లా కేసముద్రం, మే 03 చట్టం న్యూస్ :** అకాల వర్షం కారణంగా పిడుగులు పడి ఓ రైతుకు చెందిన మూడు కాడెడ్లు మృతి చెందగా సుమారు రూ. 5 లక్షల వరకు నష్టం వాటిల్లిన సంఘటన ఆదివారం కేసముద్రం మండలం తాల్లపుసపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. రైతు బత్యం సమ్మయ్య తెలిపిన వివరాల ప్రకారం. తల్లపుసపల్లి గ్రామంలో ఇంటి వద్ద స్థలం లేకపోవడంతో గ్రామ శివారు వెంకటేశ్వర స్వామి ఆలయం ప్రక్కన ఉన్న తన వ్యవసాయ భూమిలోని చెట్టు వద్ద బర్రె తో పాటు 3 కాడెడ్లను కట్టి వేసాను. అకారణంగా వచ్చిన వర్షంతో పిడుగులు చెట్టు పై పడగా చెట్టుకు కట్టిన 3 కాడెడ్ల మృతి చెందాయని, బర్రె మాత్రం బతికిందని ఆవేదన వ్యక్తం చేశాడు. మృతి చెందిన కాడెడ్ల సుమారుగా రూ. 5 లక్షల వరకు ఉంటుందని, వాటితోనే నా కుటుంబం వ్యవసాయం చేసుకుంటున్నామని రోదిస్తూ తెలిపాడు. జీవన దారం అయిన ఎడ్లు మృతి చెందడంతో వ్యవసాయం ఎలా చేసుకోవాలో తెలియడం లేదని, ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు ఆదుకోవాలని ఈసందర్భంగా సమ్మయ్య వేడుకున్నాడు.

# విద్యను అభ్యసించి సమాజానికి సేవ చేయాలి

**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్**



**నార్పల మే ,3, (చట్టం) న్యూస్ :** నార్పల మండలపరిధిలోని పలు గ్రామాలలో ఇటీవల పదవ తరగతి ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణులైన విద్యార్థులను అభినందిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్ గారు వారి ఇళ్లకు వెళ్లి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నార్పల కాగోల్ల అక్షయ, (550), వేదాంతంలహరి (497), హెచ్. సోదనపల్లి ఆకులేటి సుశాంత్ (557), తుంపెర సాకే చంద్రిక (548)వంటి ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రత్యేకంగా శాలవాలతో సత్కరించి మిఠాయి తినిపించి బహుమతిఅందించి అభినందించారు. ఈ సందర్భంగా రాజగోపాల్ గారు మాట్లాడుతూ "గ్రామీణ ప్రాంతాలలో ఉన్న విద్యార్థులు ఇలాంటి గొప్ప ఫలితాలు సాధించడం చాలా ఆనందకరం. పరిమిత వనరుల మధ్య కూడా మీరు చూపిన కృషి, పట్టుదల ప్రతి ఒక్కరికీ ఆదర్శం. విద్యనే మీ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తివంతమైన ఆయుధం. మీరు ఇదే స్ఫూర్తితో ముందుకు సాగి ఉన్నత విద్యను అభ్యసించి సమాజానికి సేవ చేసే స్థాయికి చేరాలని కోరుకుంటున్నాను. ముఖ్యంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయి. వారి పాత్ర ఎంతో గొప్పది తల్లి తండ్రులు గ్రామాలలో కూలి పనులు చేసుకుంటూ పిల్లలను చదివిస్తున్నందుకు వారి కి ధన్యవాదాలు తెలిపారు అంతేకాకుండా ప్రభుత్వం మరియు =ఋ . అజీమ్ ప్రేమ్ జీ లాంటి స్వచంద సంస్థ సహకారంతో కూడా విద్యార్థుల అభివృద్ధికి అనేక అవకాశాలున్నాయి వాటిని సద్వినియోగం చేసుకుని మరింత ఉన్నత స్థాయికి చేరాలి" అని అన్నారు.

అలాగే భవిష్యత్తులో ఇంకా మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులకు మిఠాయి తినిపించి, శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో కవి వెంకట సాయి మాజీ సర్పంచ్ సాకే రామాంజనేయులు జిల్లా యువజన విభాగం కార్యదర్శి సురేష్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్,మండల అధ్యక్షులు ప్రభుదాస్ వేదాంతం మోహన్ బూసి రామకృష్ణ వైయస్సార్సీపి ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు సూర్యనారాయణ సిద్ధరాచర్ల శివయ్య ,తుంపెర సాకే మోహన్ సాకే రామచంద్ర శివయ్య .ముత్యాలు, రామాంజనేయులు, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు, విద్యార్థుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నేడు ఎన్నికల ఫలితాలు.. ఐదు రాష్ట్రాల్లో ఎవరిది పైచేయి?

మొదటి పేజి తరువాయి..
అదనంగా 165 మంది పరిశీలకులను ఈసీ నియమించింది.

ఏర్పాట్లు పూర్తి: సోమవారం ఉదయం 8 గంటలకు లెక్కింపునకు అన్ని కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తయ్యాయి.

దీదీ ధీమా: తమ పార్టీ 200లకు పైగా సీట్లు సాధిస్తుందని మమతా బెనర్జీ స్పష్టం చేశారు.

రిపోలింగ్: బెంగాల్‌లోని 15 పోలింగ్ స్టేషన్లలో ఎండలను లెక్కచేయకుండా ఓటర్లు భారీగా ఓటు వేశారు.

ఆందోళనలు: బెంగాల్‌లో టీఎంసీ నేతలు బెదిరిస్తున్నారంటూ స్థానికులు రీపోలింగ్ సమయంలో నిరసన వ్యక్తం చేశారు.

అస్సాం ఆరోపణలు: స్ట్రాంగ్ రూమ్స్ నిర్వహణలో అవకతవకలు జరుగుతున్నాయని అస్సాం పీసీసీ చీఫ్ గౌరవ్ గొగోయ్ ఆరోపించారు.

డీకే శివకుమార్ రంగ ప్రవేశం: తమ అభ్యర్థులను కాపాడుకునేందుకు కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ గౌహతి చేరుకున్నారు.

టీవీకే ఫిర్యాదు: తమిళనాడులో కౌంటింగ్ కేంద్రాల వద్ద భద్రత పెంచాలని మరియు తమ పార్టీ కార్యాలయంపై దాడిపై విజయ్ నేతృత్వంలోని టీవీకే ఫిర్యాదు చేసింది.

# 'శాంతి ప్రణాళిక' సమర్పించిన ఇరాన్.. ట్రంప్ రియాక్షన్ ఏంటి?

మొదటి పేజి తరువాయి..
ఘరీబాబాదీ "శాశ్వత శాంతి కోసం మేము మా ప్రణాళికను పాకిస్థాన్ ద్వారా అమెరికాకు పంపాము. ఇప్పుడు దౌత్యం వైపు వెళ్తారో లేక ఘర్షణను కొనసాగిస్తారో తేల్చుకోవాల్సింది అమెరికానే" అని ఇరాన్ విదేశీ వ్యవహారాల ఉప మంత్రి కాజెం ఘరీబాబాదీ స్పష్టం చేశారు. అయితే, అమెరికా చిత్తశుద్ధిపై తమకు పూర్తి నమ్మకం లేదని ఆయన వ్యాఖ్యానించారు.

**సంతృప్తికరంగా లేదు: డొనాల్డ్ ట్రంప్**

ఇరాన్ పంపిన ఈ 14 అంశాల ప్రతిపాదనపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పెదవి విరిచారు. వైట్ హౌస్‌లో మీడియాతో మాట్లాడుతూ.. "వారు ఒప్పందం చేసుకోవాలని చూస్తున్నారు, కానీ అది నాకు సంతృప్తికరంగా లేదు. ఏం జరుగుతుందో వేచి చూద్దాం" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. దీనితో ఈ శాంతి ప్రయత్నాలు ఏ తీరానికి చేరుతాయనేది ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఉత్కంఠగా మారింది.

# కవిత కొత్త పార్టీపై కేఏ పాల్ షాకింగ్ కామెంట్స్

మొదటి పేజి తరువాయి..
పెడుతున్నారని, దీనివల్ల ప్రజలకు ఎలాంటి లాభం లేదని విమర్శించారు. ట్రంప్‌తో చర్చలు -- ప్రపంచ శాంతి 2008లో జరిగిన ఒక పాత సంఘటనను పాల్ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అప్పట్లో పార్టీ నిధుల కోసం కవిత తనను 10 కోట్లు అడిగారని, తాను 15 కోట్లు ఇవ్వాలని అనుకున్నానని చెప్పారు. అయితే, కేసీఆర్ స్వయంగా తనకు ఫోన్ చేసి కవితకు ఒక్క రూపాయి కూడా ఇవ్వవద్దని కోరడంతో వెనక్కి తగ్గానని సంచలన వ్యాఖ్యలు చేశారు.

అంతర్జాతీయ వేదికపై తనకున్న పట్టును చాటుకుంటూ.. అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలను తగ్గించేందుకు తాను కృషి చేస్తున్నానని పాల్ తెలిపారు. దీనిపై తాను డొనాల్డ్ ట్రంప్‌తో చర్చిస్తున్నానని, ప్రపంచవ్యాప్తంగా 850 కోట్ల మంది ప్రాణాలు కాపాడడమే తన లక్ష్యమని వెల్లడించారు. తెలుగు రాష్ట్రాలను అభివృద్ధి చేసే సామర్థ్యం తనకే ఉందని, అప్పులు తీసుకురాగలనని ధీమా వ్యక్తం చేశారు.

# నిర్వహణ లేక నిరుపయోగంగా ఆట స్థలాలు

- క్రీడా ప్రాంగణాలపై పట్టిం ఏది
- లక్షల రూపాయల ప్రజాధనం వృధా

**రాయికల్ మే 3 చట్టం :** రాజుల సొమ్ము రాళ్లపాలు అన్న చందనంగా తెలంగాణ క్రీడా స్థలాలు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు గత ప్రభుత్వం గ్రామానికి ఒక క్రీడ ప్రాంగణాన్ని నిర్మించారు. వాటికోసం సుమారు మూడు నుంచి ఐదు లక్షల వరకు నిధులు కూడా కేటాయించారు. క్రీడాకార్డుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడ ప్రాంగణాలు నిర్మించారు. వాటి నిర్వహణ మాత్రం మరిచారు. అసంపూర్తి పనులతో ఏర్పాటుచేసిన క్రీడా ప్రాంగణంలో పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలు ఆనవాళ్లు కోల్పోతున్నాయి. క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసి నుండి ఇప్పటివరకు వాటిని పట్టించుకునే నాధుడు కరువయ్యాడు. పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారుల పర్యవేక్షణ లేక పిచ్చి మొక్కలు, చెత్త, చెదారం, రాళ్లు, రప్పలతో నిండిపోయాయి. క్రీడా మైదానాలు అలంకారప్రాయంగా మిగిలిపోయాయి. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. దీంతో క్రీడా ప్రాంగణాలు కనుమరుగు అవుతున్నాయి. ప్రస్తుతం క్రీడా ప్రాంగణాలన్నీ వడ్లు, మక్కలు ఆరబెట్టడానికే సరిపోతున్నాయి. క్రీడా ప్రాంగణంలో వసతులు కల్పించి క్రీడాకారులు ప్రతిభను వెలికి తీసేందుకు తోడ్పాటు అందించాలని గ్రామీణ ప్రాంత పూర్వ క్రీడాకారులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.






# నేడు తెలంగాణ చౌక్ లో జీవో నంబర్ 7 ప్రతులను దగ్ధం చేయండి

**బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు నారోజు రాకేష్ చారి**

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మే 3,(చట్టం బ్యూరో) :** బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు నారోజు రాకేష్ అధ్యక్షతన బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ జీవో నంబర్ 7 ప్రతులను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నారోజు రాకేష్ మాట్లాడుతూ బీసీ విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని తూట్లు పొడుస్తూ, ఫీజు రియంబర్స్మెంట్ స్కీమును రద్దు చేయాల నే కుట్రతో రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 7 ను తీసుకువచ్చింది, ఒకవైపు కాలేజీలు, బీసీ, ఎస్సీ ఎస్టీ మైనార్టీ, ఈబీసీ విద్యార్థుల వద్ద ఫీజు వసూలు చేసుకోవచ్చు అని రాష్ట్ర హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడం, దాదాపు కోర్టు తీర్పును సమర్థిస్తున్నట్లుగా రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను గత నాలుగు సంవత్సరాలుగా విడుదల చేయకుండా, ఇంకొక వైపు ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విద్యార్థుల ఖాతాలలో జమ చేస్తామని చెబుతూశీది, ఇక విద్యార్థుల నుండి ప్రైవేట్ కాలేజీలు అడ్మిషన్ సమయంలో ఫీజులు వసూలు చేసుకోవచ్చని ప్రభుత్వం చెప్పకనే జీవో నెంబర్ 7 ద్వారా చెప్పింది, కావున ఈ జీవో నెంబర్ 7 బడుగు బలహీన వర్గాల విద్యార్థులను ఉన్నత విద్య నుండి వెళ్లగొట్టడానికి, ఇది బీసీ విద్యార్థుల చదువుకు గొడ్డలి పెట్టు లాంటిది ఈ కుట్రలను వ్యతిరేకిస్తూ ఫీజుల రియంబర్స్మెంట్ పథకాన్ని యధావిధిగా అమలు చేయాలని, గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న 7500 కోట్ల ఫీజుల రియంబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూన్నము,ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి జి ఎస్ ఆనంద్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ,జిల్లా మహిళా అధ్యక్షురాలు దేవరకొండ సంతోషిని, బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు మంతెన కిరణ్,బ్రహ్మాచారి,మురళి,బీసీ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గాజె ప్రజ్జోత్ ,బిసి విద్యార్థు సంఘం ఉపాధ్యక్షులు , బియ్యని తిరుపతి,బోయిని ప్రశాంత్,విజయ్ , ఆశిష్ గౌడ్ పురుషోత్తం,ఆదర్శ్ ల తో పాటు బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు,




# రైల్వే సిబ్బంది ఆదర్శంగా ముందుకు... సేవను జీవితాంతం ధర్మంగా మార్చిన మహత్తర ఉదాహరణ

ఇప్పటి కాలంలో యువతకు వినోదం అంటే మొబైల్ స్క్రీన్స్, మధ్య వయస్సు వారికి సెలవులు అనిపిస్తున్న ఈ సమయంలో, సేవ అనే విలువను కొత్తగా నిర్వచిస్తున్న ఒక విశిష్ట సమూహం ఉంది. సేవలో ఉన్న మరియు రిటైర్డ్ అయిన రైల్వే ఉద్యోగులు సమాజానికి తిరిగి ఇవ్వాలనే సంకల్పంతో అహర్నిశలు శ్రమిస్తున్నారు. తీవ్రమైన వేసవి ఎండలను లెక్కచేయకుండా, ఈ సేవా దృక్పథం వారికి వయస్సు లేదా రిటైర్మెంట్ అనే పరిమితులు లేవని నిరూపిస్తోంది.

ఉష్ణోగ్రతలు పెరిగి ఎండ మండుతున్న వేళ, ఈ రైల్వే వాలంటీర్లు---వారిలో చాలామంది మాజీ ఉద్యోగులు---వేలాది ప్రయాణికులు, యాత్రికులకు ఉపశమనం కలిగిస్తున్నారు. రైల్వే స్టేషన్లు మరియు ముఖ్య ప్రదేశాలలో తాగునీరు పంపిణీ చేస్తూ, ప్రయాణికులకు ఊరట కలిగిస్తున్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన సింహాచలం వద్ద వీరి సేవ మరింత విశిష్టంగా నిలుస్తోంది. ఇక్కడ రిటైర్డ్ రైల్వే సిబ్బంది పులిహోర, మజ్జిగ, పొంగలి వంటి ఆహారాన్ని తయారు చేసి భక్తులకు అందిస్తున్నారు. ఉదయం వంటతో మొదలయ్యే వారి సేవ, మధ్యాహ్నం పంపిణీతో కొనసాగి, చివరికి శుభ్రపరిచే పనులతో ముగుస్తుంది---ఇది నిస్వార్థ సేవకు నిదర్శనం.




విశ్రాంతి లేదా వినోదం వైపు వెళ్లకుండా, ఈ వ్యక్తులు ఉన్నతమైన సేవ మార్గాన్ని ఎంచుకున్నారు. వారి కృషి వేడిని తగ్గించడం మాత్రమే కాదు, సమాజంలో అనుబంధం మరియు దయ భావాలను పెంపొందిస్తోంది.


ఈ సేవా కార్యక్రమానికి దువ్వాడ రైల్ యూజర్స్ అసోసియేషన్ కీలక పాత్ర పోషిస్తోంది. శ్రీ కే. ఈశ్వరరావు మార్గదర్శకత్వంలో ఎన్జీఓలు, స్థానిక వాలంటీర్లు, పోలీస్ సిబ్బంది కలిసి ఈ సేవలో భాగమవుతున్నారు.

ఈ కార్యక్రమం ఈస్ట్ కోస్ట్ రైల్వే వాల్టేర్ డివిజన్ చేపడుతున్న ఉచిత తాగునీటి సేవలకు మద్దతుగా నిలుస్తోంది. ఈ గొప్ప సేవా కార్యక్రమాలను ప్రశంసిస్తూ డివిజనల్ రైల్వే మేనేజర్ శ్రీ లలిత్ బోహ్రా అభినందనలు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు నేటి యువతకు ప్రేరణగా నిలుస్తాయని ఆయన అన్నారు. సేవను హృదయపూర్వకంగా ఆచరించినప్పుడు అది జీవితాంతం కొనసాగించే యాత్రగా మారుతుందని ఈ కార్యక్రమం ప్రత్యక్ష ఉదాహరణగా నిలుస్తోంది.

## కవితమ్మ ప్రవేశ పెట్టిన పాంచజన్యంతో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపిల మైండ్ బ్లాక్ అయ్యింది ;

**తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధ్యక్షురాలు కవితమ్మ ను కలిసిన TRS జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ ;**

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మే 3 ,(చట్టం బ్యూరో) :** కరీంనగర్ జిల్లాలో తెలంగాణ రక్షణ సేన బలోపేతం చెయ్యాలని సూచన. తెలంగాణ రాజకీయాలలో కవితమ్మ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం కావడంతో తెలంగాణ రాజకీయ పార్టీలు ఆగం ఆగం అవుతున్నాయని తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. తెలంగాణ రక్షణ సేన అనే రాజకీయ పార్టీని ప్రకటించి తెలంగాణ ఆత్మ గౌరవాన్ని కవితమ్మ నిలబెట్టారని కొన్ని రాజకీయ పార్టీలు తెలంగాణ పేరును వదిలేసుకొని దేశ సంచారులు అయినందున వారికి కూడ తెలంగాణ ప్రజలు తగిన విధంగా బుద్ధి చెప్పారని అన్నారు.

కవితమ్మ నాయకత్వంలో తెలంగాణ రక్షణ సేన కేవలం తెలంగాణ అభివృద్ధి, ఇక్కడి ప్రజల సంక్షేమం కోసమే పనిచేస్తుందని వారు అన్నారు. తెలంగాణ ప్రజలకు కవితమ్మ నాయకత్వంమే రక్షణగా ఉంటుందని. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి మొదటినుండి తెలంగాణ ప్రజలమీద వివక్షతోనే ఉందని. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తెలంగాణను దోచుకుని డిల్లీకి పంపడంతోనే సరిపోతుందని. ఇక ప్రధాన ప్రతిపక్షం బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ వాదాన్ని ఇక్కడి ప్రజల ప్రయోజనాలు వదిలేసి పోయిందని ఇప్పుడు తెలంగాణ హక్కుల కోసం పోరాడేది కేవలం కవితమ్మ నాయకత్వంలో ఎర్పడిన తెలంగాణ రక్షణ సేనదే అని ౧=ూ జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.

---------

## కాల్పుల ఘటనలో గాయపడ్డ బాధితులకు అన్ని రకాలుగా అండగా ఉంటాం..

- ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తాం..
- ప్రజలు ఆందోళన చెందవద్దు..
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మే 3 ,(చట్టం బ్యూరో) :** కరీంనగర్ లోని పీఎంజే జ్యువెలరీ లో చొరబడి కాల్పులు జరిపి దొంగతనానికి పాల్పడిన దుండగులను పోలీసులు పట్టుకొని కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. పిఎంజె జువెలర్స్ లో దుండగులు జరిపిన కాల్పుల్లో పలువురు గాయపడ్డారని వారికి మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. బాధితులకు ప్రభుత్వం తరఫున సహాయ సహకారాలు అందేలా చూస్తామని చెప్పారు. బాధితులకు అన్ని రకాలుగా అండగా ఉంటామని తెలిపారు. డిఐజి చంద్రశేఖర్ రెడ్డి సిపి గౌస్ ఆలం సత్వరమే స్పందించి ఘటనా స్థలాన్ని సందర్శించి వివరాలు సేకరించిన అభినందనీయమని పేర్కొన్నారు. దుండగులను పట్టుకునేందుకు పోలీస్ అధికారులు ముమ్మరం గా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. కాల్పుల ఘటన చోరీపై ప్రజలంతా ఎలాంటి ఆందోళన చెందవద్దని రాజేందర్రావు కోరారు. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు అహర్నిశలు పాటుపడుతున్నారని పేర్కొన్నారు.



## మల్రిపల్లి ప్రాజెక్ట్ పనులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించిన ప్రభుత్వ విప్




**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మే 3 ,(చట్టం బ్యూరో):** మల్రిపల్లి ప్రాజెక్ట్ పనులను వేగవంతం చేయాలని అధికారులకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సూచించారు. శనివారం వేములవాడ రూరల్ మండలం మల్రిపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న మల్రిపల్లి ప్రాజెక్ట్ను రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ,జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రస్తుతం జరుగుతున్న పనుల పురోగతిని సమీక్షించి, పనుల్లో వేగం కూడా పెంచాలని అధికారులు, సంబంధిత కాంట్రాక్టర్కు ఆదేశాలు జారీ చేశారు. నిర్దేశిత గడువులో పనులు పూర్తి చేసి రైతులకు త్వరితగతిన సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఎల్లంపల్లి ప్రాజెక్ట్ ద్వారా అందుతున్న నీటిని సమర్థవంతంగా వినియోగించుకునేలా అనుసంధాన ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయడం జరుగుతోందన్నారు...



మల్రిపల్లి ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత కుడి, ఎడమ కాల్వల ద్వారా సుమారు 3,600 ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా మల్లారం, నాగయ్యపల్లి, పోచెట్టిపల్లి, కొనయపల్లి, కాశయ్యపల్లి, ఎదురు గట్ల, చెక్కపల్లి, అచ్చన్నపేట, వెంకటంపల్లి, బాలరాజపల్లి తదితర గ్రామాలకు ప్రత్యక్ష, పరోక్ష లాభాలు చేకూరుతాయని పేర్కొన్నారు.

భూసేకరణకు సంబంధించిన రైతులకు ఇవ్వాల్సిన నష్టపరిహారం నిధులు సిద్ధంగా ఉన్నాయని వివరించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**నియోజకవర్గంలోని సాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి**

వేములవాడ నియోజకవర్గ పరిధిలోని ప్రాజెక్టు నిర్మాణం కోసం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు విప్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సాగునీటి రంగానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రతి ఎకరానికి నీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. నంది మేడారం పంపుల ద్వారా నీటి సరఫరాను మరింత మెరుగుపరచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. కలికోట సూరమ్మ ప్రాజెక్ట్, లచ్చపేట రిజర్వాయర్, ఎర్రచెరువు, పటేల్ చెరువుల అభివృద్ధి పనులను కూడా వేగవంతం చేసి రైతులకు నీరు అందించే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మల్రిపల్లిలో రైతు వేదిక, గోదాముల నిర్మాణానికి భూమి కేటాయించి నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడం, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం ప్రభుత్వ ధ్యేయమన్నారు. పరిశీలనలో ఆర్డీఓ రాధాభాయ్, నీటి పారుదల శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డిపిఓ ప్రమీల కనుసెనులో అక్రమ నిర్మాణాలు

- ఫిర్యాదులు వచ్చినా సరే పట్టించుకోని ప్లానింగ్ అధికారులు
- అక్రమ నిర్మాణాలపై చర్యలు ఉండవా

విశాఖపట్నం......24 వ వార్డు నక్క వాని పాలెం జావా షోరూమ్ డౌన్లో లో అక్రమ అదనపు అంతస్తు నిర్మాణం చేయడాని కి టౌన్ ప్లానింగ్ అధికారులు కూడా వాటా మట్టి చెప్పినట్టు... అందువల్లే ఆ నిర్మాణం వైపు ఎన్ని ఫిర్యాదులు వచ్చినా చూడట్లేదు అంటూ వ్యవహరిస్తున్నట్లు సమాచారం అక్రమ నిర్మాణాలు జరగడానికి కారణమైన అధికారులపై ఏసీబీ నిఘా ఉన్నందువలన ట్రాన్స్ఫర్లు కూడా చేయించుకోవడానికి సిద్ధంగా ఉన్నారే తప్ప అక్రమ నిర్మాణాలు ఆపడంలో ఎటువంటి చర్యలు తీసుకోవట్లేదని ప్రభుత్వ జీతాలు సరిపోక అడ్డదారుల్లో లక్షల్లో లంచాలు తీసుకున్నట్టుగా ఈ బిల్డింగ్ సాక్ష్యంగా మిగులుతుంది... పై అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు... అవినీతి అధికారులపై కలెక్టర్ వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు...




# కరీంనగర్‌లో హై అలెర్ట్

**కాల్పుల దోపిడీ తర్వాత నగరమంతా పోలీసుల కట్టుదిట్టమైన నిఘా!**




**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మే 3 ,(చట్టం బ్యూరో) :** కరీంనగర్ నగరంలోని జ్యోతినగర్ పీఎంజే జ్యువెలరీ షాపులో జరిగిన కాల్పులు, దోపిడీ ఘటన అనంతరం పోలీసులు నగరవ్యాప్తంగా హై అలెర్ట్ ప్రకటించారు. నిందితుల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. నగరంలోని ప్రధాన రహదారులు, జంక్షన్లు, శివారు ప్రాంతాలు, బయటి మార్గాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోంది. ఘటనకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజీలను పోలీసులు సేకరించి దుండగుల కదలికలపై ఆరా తీస్తున్నారు. క్లూస్ టీం, ఫోరెన్సిక్ బృందాలు ఆధారాలు సేకరిస్తుండగా, ఉన్నతాధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.




కాల్పుల దోపిడీతో కరీంనగర్ ఉలిక్కిపాటు.. నిందితుల వేటలో పోలీసులు ఫుల్ అలెర్ట్!

# ప్రసిద్ధి దేవాలయం అహోబిలం



అహోబిలం కర్నూలు జిల్లా, ఆళ్లగడ్డ మండలానికి చెందిన గ్రామం.%ళ18%పిన్ కోడ్ : 518 543. ఇక్కడ ప్రసిద్ధి చెందిన లక్ష్మీనరసింహ స్వామి ఆలయం ఉంది.

దిగువ అహోబిలం ఆలయం
ఉగ్ర స్తంభము
ఉగ్ర నరసింహ స్వామి
భవనాశని జలపాతము
అహోబిలం దేవాలయంలోని ఒక స్తంభం.

ఇది మండల కేంద్రమైన ఆళ్లగడ్డ నుండి 22 కి. మీ. దూరం లోను, సమీప పట్టణమైన నంద్యాల నుండి 60 కి. మీ. దూరంలోనూ ఉంది. 2011 భారత జనగణన గణాంకాల ప్రకారం ఈ గ్రామం 1019 ఇళ్లతో, 3732 జనాభాతో 1350 హెక్టార్లలో విస్తరించి ఉంది. గ్రామంలో మగవారి సంఖ్య 1898, ఆడవారి సంఖ్య 1834. షెడ్యూల్డ్ కులాల సంఖ్య 371 కాగా షెడ్యూల్డ్ తెగల సంఖ్య 1494. గ్రామం యొక్క జనగణన లొకేషన్ కోడ్ 594549

## విద్యా సౌకర్యాలు

గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు రెండు, ప్రైవేటు ప్రాథమిక పాఠశాల ఒకటి, ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ఒకటి, ప్రభుత్వ మాధ్యమిక పాఠశాల ఒకటి ఉన్నాయి. సమీప బాలబడి ఆళ్లగడ్డలో ఉంది.సమీప జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఆర్ట్స్ / సైన్స్ డిగ్రీ కళాశాల ఆళ్లగడ్డలోను, ఇంజనీరింగ్ కళాశాల కె. కందుకూరులోనూ ఉన్నాయి. సమీప వైద్య కళాశాల, మేనేజిమెంటు కళాశాల, పాలీటెక్నిక్ నంద్యాలలో ఉన్నాయి. సమీప వృత్తి విద్యా శిక్షణ పాఠశాల, అనియత విద్యా కేంద్రం నంద్యాలలోను, దివ్యాంగుల ప్రత్యేక పాఠశాల కర్నూలు లోనూ ఉన్నాయి.

## వైద్య సౌకర్యం

## ప్రభుత్వ వైద్య సౌకర్యం

అహోబిలంలో ఉన్న ఒకప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు డాక్టర్లు, ముగ్గురు పారామెడికల్ సిబ్బందీ ఉన్నారు. ఒక ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో డాక్టర్లు లేరు. ఒకరు పారామెడికల్ సిబ్బంది ఉన్నారు. ఒక పశు వైద్యశాలలో ఒక డాక్టరు, ఇద్దరు పారామెడికల్ సిబ్బందీ ఉన్నారు. సమీప సామాజిక ఆరోగ్య కేంద్రం, మాతా శిశు సంరక్షణ కేంద్రం, టి. బి వైద్యశాల గ్రామం నుండి 10 కి.మీ. కంటే ఎక్కువ దూరంలో ఉన్నాయి. అలోపతి ఆసుపత్రి, ప్రత్యామ్నాయ ఔషధ ఆసుపత్రి, డిస్పెన్సరీ, సంచార వైద్య శాల, కుటుంబ సంక్షేమ కేంద్రం గ్రామం నుండి 10 కి.మీ. కంటే ఎక్కువ దూరంలో ఉన్నాయి.

## ప్రైవేటు వైద్య సౌకర్యం

గ్రామంలో 7 ప్రైవేటు వైద్య సౌకర్యాలున్నాయి. ఎమ్బీబీయెస్ డాక్టర్లు ఇద్దరు, ఎమ్బీబీయెస్ కాకుండా ఇతర డిగ్రీ చదివిన డాక్టర్లు ముగ్గురు, డిగ్రీ లేని డాక్టర్లు ఇద్దరు ఉన్నారు. ఒక మందుల దుకాణం ఉంది.

## తాగు నీరు

గ్రామంలో కుళాయిల ద్వారా రక్షిత మంచినీటి సరఫరా జరుగుతోంది. బావుల నీరు కూడా అందుబాటులో ఉంది. గ్రామంలో ఏడాది పొడుగునా చేతి పంపుల ద్వారా నీరు అందుతుంది. బోరు బావుల ద్వారా కూడా ఏడాది పొడుగునా నీరు అందుతుంది. కాలువ/వాగు/నది ద్వారా, చెరువు ద్వారా కూడా గ్రామానికి తాగునీరు లభిస్తుంది.

## పారిశుధ్యం





మురుగు నీరు బహిరంగ కాలువల ద్వారా ప్రవహిస్తుంది. మురుగునీరు బహిరంగంగా, కచ్చా కాలువల ద్వారా కూడా ప్రవహిస్తుంది. మురుగు నీటిని నేరుగా జల వనరుల్లోకి వదులుతున్నారు. గ్రామంలో సంపూర్ణ పారిశు ధ్య పథకం అమలవుతోంది. సామాజిక మరుగుదొడ్డి సౌకర్యం లేదు. ఇంటింటికీ తిరిగి వ్యర్థాలను సేకరించే వ్యవస్థ లేదు. సామాజిక బయోగ్యాస్ ఉత్పాదక వ్యవస్థ లేదు. చెత్తను వీధుల పక్కనే పారబోస్తారు.

## సమాచార, రవాణా సౌకర్యాలు

అహోబిలంలో సబ్ పోస్టాఫీసు సౌకర్యం ఉంది. పోస్టాఫీసు సౌకర్యం, పోస్ట్ అండ్ టెలిగ్రాఫ్ ఆఫీసు గ్రామం నుండి 10 కి.మీ.కి పైబడిన దూరంలో ఉన్నాయి. లాండ్ లైన్ టెలిఫోన్, పబ్లిక్ ఫోన్ ఆఫీసు, మొబైల్ ఫోన్ మొదలైన సౌకర్యాలు ఉన్నాయి. ఇంటర్నెట్ కెఫె / సామాన్య సేవా కేంద్రం, ప్రైవేటు కొరియర్ గ్రామం నుండి 10 కి.మీ.కి పైబడిన దూరంలో ఉన్నాయి. గ్రామానికి సమీప ప్రాంతాల నుండి ప్రభుత్వ రవాణా సంస్థ బస్సులుప్రైవేటు బస్సులు తిరుగు తున్నాయి. సమీప గ్రామాల నుండి ఆటో సౌకర్యం కూడా ఉంది. వ్యవసాయం కొరకు వాడేందుకు గ్రామంలో ట్రాక్టర్లున్నాయి. రైల్వే స్టేషన్ గ్రామం నుండి 10 కి.మీ.కి పైబడిన దూరంలో ఉంది. జిల్లా రహదారి గ్రామం గుండా పోతోంది. జాతీయ రహదారి, రాష్ట్ర రహదారి, ప్రధాన జిల్లా రహదారి గ్రామం నుండి 10 కి.మీ.కి పైబడిన దూరంలో ఉన్నాయి. గ్రామంలో తారు రోడ్లు, కంకర రోడ్లు, మట్టిరోడ్లూ ఉన్నాయి.

## మార్కెటింగు, బ్యాంకింగు

గ్రామంలో స్వయం సహాయక బృందం, పౌర సరఫరాల కేంద్రం ఉన్నాయి. ఏటీఎమ్, వాణిజ్య బ్యాంకు, సహకార బ్యాంకు, వ్యవసాయ పరపతి సంఘం గ్రామం నుండి 10 కి.మీ.కి పైబడిన దూరంలో ఉన్నాయి. వారం వారం సంత, వ్యవసాయ మార్కెటింగ్ సొసైటీ గ్రామం నుండి 10 కి.మీ.కి పైబడిన దూరంలో ఉన్నాయి.

## ఆరోగ్యం, పోషణ, వినోద సౌకర్యాలు

గ్రామంలో అంగన్ వాడీ కేంద్రం, ఇతర పోషకాహార కేంద్రాలు, ఆశా కార్యకర్త ఉన్నాయి. గ్రామంలో వార్తాపత్రిక పంపిణీ జరుగుతుంది. అసెంబ్లీ పోలింగ్ కేంద్రం, జనన మరణాల నమోదు కార్యాలయం ఉన్నాయి. సమీకృత బాలల అభివృద్ధి పథకం, ఆటల మైదానం గ్రామం నుండి 10 కి.మీ.కి పైబడిన దూరంలో ఉన్నాయి. సినిమా హాలు, గ్రంథాలయం, పబ్లిక్ రీడింగ్ రూం గ్రామం నుండి 10 కి.మీ.కి పైబడిన దూరంలో ఉన్నాయి.

## విద్యుత్తు

గ్రామంలో గృహావసరాల నిమిత్తం విద్యుత్ సరఫరా వ్యవస్థ ఉంది. రోజుకు 7 గంటల పాటు వ్యవసాయానికి, 7 గంటల పాటు వాణిజ్య అవసరాల కోసం కూడా విద్యుత్ సరఫరా చేస్తున్నారు.

## భూమి వినియోగం

అహోబిలంలో భూ వినియోగం కింది విధంగా ఉంది:
అడవి: 368 హెక్టార్లు
వ్యవసాయేతర వినియోగంలో ఉన్న భూమి: 204 హెక్టార్లు
వ్యవసాయం సాగని, బంజరు భూమి: 59 హెక్టార్లు
శాశ్వత పచ్చిక ప్రాంతాలు, ఇతర మేత భూమి: 183 హెక్టార్లు
తోటలు మొదలైనవి సాగవుతున్న భూమి: 2 హెక్టార్లు
వ్యవసాయం చేయదగ్గ బంజరు భూమి: 48 హెక్టార్లు
సాగులో లేని భూముల్లో బీడు భూములు కానివి: 21 హెక్టార్లు
బంజరు భూమి: 25 హెక్టార్లు
నికరంగా విత్తిన భూమి: 440 హెక్టార్లు
నీటి సౌకర్యం లేని భూమి: 423 హెక్టార్లు
వివిధ వనరుల నుండి సాగునీరు లభిస్తున్న భూమి: 63 హెక్టార్లు

## నీటిపారుదల సౌకర్యాలు

అహోబిలంలో వ్యవసాయానికి నీటి సరఫరా కింది వనరుల ద్వారా జరుగుతోంది.
కాలువలు: 31 హెక్టార్లులి బావులు/బోరు బావులు: 24 హెక్టార్లులి చెరువులు: 8 హెక్టార్లు
ఉత్పత్తి
అహోబిలంలో ఈ కింది వస్తువులు ఉత్పత్తి అవుతున్నాయి.

## ప్రధాన పంటలు

వరి, కందులు, మినుములు
అహోబిలంలో ఉగ్రస్తంభానికి చేరుకునేందుకు వెళ్లాల్సిన మార్గం

అహోబలం హిందూ యాత్రికులకే కాక, పర్యాటక కేంద్రంగా, కొండలు, నదులు, ప్రకృతి అలంకారాలకు నైసర్గిక స్వరూపాలు. ఇది ముఖ్యంగా వైష్ణవ యాత్రికులకు పవిత్ర పుణ్యక్షేత్రం. పురాణ ప్రసిద్ధిగాంచిన అహోబిలాన్ని అహోబలం అని కూడా వ్యవహరిస్తారు. నరసింహుడి బలాన్ని, శక్తిని దేవతలు ప్రశంసించడం వల్ల అహోబలమైనది. ఎగువ మహోబలంలో ప్రహ్లాదుని తపస్సుకు మెచ్చి స్వయంభువుగా బిలంలో వెలిసినాడు కావున అహోబిలం అని కూడా పిలుస్తారు. నరహరి తన అవతారాన్ని భక్తుల కోసం తొమ్మిది ప్రదేశాలలో ప్రకటించాడు కావున నవనారసింహక్షేత్రం అని అంటారు. నవనారసింహులలో దిగువ అహోబిలంలో పేర్కొనబడలేదు. కాని ఈ ఆలయప్రాశస్తం అమోఘమైనది. ఇక్కడికి వచ్చిన భక్తులు ఎగువ దిగువ అహోబల పుణ్యక్షేత్రాలను సందర్శించి తరిస్తారు. ఈ క్షేత్రం కర్నూలు జిల్లాలోని నంద్యాల రైల్వేస్టేషన్ కు 68 కిలోమీటర్ల దూరంలోని ఆళ్ళగడ్డకు 24 కిలోమీటర్ల దూరములో ఉంది. అన్ని ప్రధాన క్షేత్రముల నుండి అహోబిలం చేరడానికి మార్గాలు, రవాణా సౌకర్యములున్నవి. ఈ క్షేత్రం సముద్రమట్టమునకు 2800 అడుగుల ఎత్తులో ఉంది. అహోబలంలో ప్రదానమయినది భవనాశిని నది. లక్ష్మినరసింహుని పద సరసజములు కడిగే పాద్యంగా గగన గంగ భువికి దిగి వచ్చింది. ఈ దివ్య తీర్థంలో స్వయంభువుగా వెలసిన దేవదేవుడు ఉగ్రనరసింహస్వామి. పరమ భాగవతుడయిన ప్రహ్లాదుని రక్షించడం కోసం హిరణ్యకశిపుణ్ణి వధించడం కోసం హరి నరహరిగా ఆవిర్భవించాడు. ఆ అవతార కథ సాగిన ప్రదేశమే ఈ అహోబలక్షేత్రం. దిగువ అహోబలంలో వెలసిన ప్రహ్లాదవరదుని సన్నిధానం లక్ష్మీనరసింహస్వామి విశిష్ట అద్వైతాలకు కార్యకలాపాలకు కేంద్రం. వేద ఘోషలతో దివ్యప్రబంధ సూక్తులతో అర్చకుల ఆరగింపులతో కోలాహలంగా ఉంటుంది. శ్రీ కార్యపరుల పరమ భక్తుల ఏకాంత భక్తికి అమృతవల్లి సమేత నరసింహుడు పరవశించి సేవింపవచ్చిన వారికి కోరకనే వరాలు అనుగ్రహిస్తాడు. ప్రహ్లాద వరదుడు లక్ష్మీ సమేతుడై సుందరంగా శేషపీఠం మీద అవతరించాడు. వీరి సహితంగా అమృతవల్లి సన్నిధి అండాల్ సన్నిధి ఉన్నాయి. ఇక్కడ వైష్ణవ ఆచార్యులకు, అళ్వారులకు ప్రత్యేక సన్నిధాలున్నవి. వేంకటేశ్వరునకు పద్మావతి వివాహ సమయమున శ్రీ నరసింహస్వామిని ప్రతిష్ఠించి ఆరాధించాడు కావున ఈ ఐతిహ్యానికి గుర్తుగా వెంకటేశ్వరుని సన్నిధి, కళ్యాణ మంటపం ఉంది. ప్రహ్లాద వరదుడు ఉభయనాంచారులయిన శ్రీదేవి, భూదేవి విగ్రహాలు స్వర్ణ కవచాలతో మూలమూర్తులకు దివ్యాభిషేకాలతో, దివ్య ఆభరణములతో నేత్ర పర్వంగా నిలిచింది. ఈ క్షేత్రం 108 దివ్య క్షేత్రములలో ప్రముఖమైనది. వైష్ణవ ఆళ్వారులు దర్శించి స్తుతించిన క్షేత్రమును మాత్రమే దివ్యక్షేత్రములు అంటారు. ఈ క్షేత్రం నల్లమల అడవులలో ఉంది. ఆదిశేషుడు పర్వతాకృతి పొందినాడని పౌరాణిక విశ్వాసం. ఈ పర్వత ప్రకృతి సౌందర్యానికి మురిసిపోయిన ఆదిశేషుడు వయ్యారంగా పవళించారు. ఆ పడగలపై శ్రీనివాసుడు, నడుముపై నారసింహుడు, తోకపై మల్లిఖార్జునుడు ఆవిర్భవించారు. వీరు నల్లమల మగసిరులుగా మలచారు. తిరుమల, అహోబిలం, శ్రీశైలం స్వయం వ్యక్త క్షేత్రాలు. అహోబిలక్షేత్ర ప్రసిద్ధికి, అభివృద్ధికి ఎందురో రాజులు, రాజన్యులు, ఎన్నో సేవలందించారు. పల్లవులు, చోళులు, విద్యానగరరాజులు, చాళుక్యులు, కాకతీయులు, విజయనగరరాజులు, రెడ్డిరాజులు అభివృద్ధికి వికాసానికి తోడ్పడినారు. 15వ శతాబ్దంలో తురుష్కుల దండయాత్రలో అహోబిలక్షేత్రం పడి నలిగిపోయింది. రంగరాయల ప్రభువు తురుష్కుల మీద విజయం సాధించి జీయరుగారికి అహోబిలక్షేత్రాన్ని అప్పగించి, జయానికి గుర్తుగా ఉన్నతోన్నత మయిన జయస్తంభాన్ని దేవాలయ చివరి ప్రాకారమందు స్థాపించాడు. ఇది ఇప్పటికి మనం చూడవచ్చు. పరమశివ భక్తుడయిన ప్రతాప రుద్రమహారాజు దినచర్య ప్రకారం శివలింగం పోతపోయగా నృసింహాకృతి వచ్చినందుకు ఆ విగ్రహాన్ని మొదటి అహోబిల పీఠాధిపతి వారికి అప్పగించి, జీవితాంతం నరసింహుని సేవించి పూజించాడు. ఈ క్షేత్రానికి నగరి, నిధి, తక్ష్యాద్రి, గరుడాద్రి, శింగవేళ్ కుంద్రం, ఎగువ తిరుపతి, పెద అహోబిలం, భార్గవతీర్థం, నవనారసింహ క్షేత్రం అనే పేర్లు కూడా కలవని పురాణములు చెప్పుచున్నవి. తురుష్కుల దండయాత్రలో విచ్ఛిన్నమయిన అహోబల్ క్షేత్రానికి 43వ పీఠాధిపతి పంచసంస్కారాలలో 44వ పీఠాధిపతి ఆశీస్సులతో మధురాంతకం నుండి అహోబలం మేనేజర్ గా నియమితులయిన ఆర్. లక్ష్మినారాయణ కాలమునుండి పూర్వవైభవాన్ని సంతరించుకుంటూ వస్తున్నది. ఇతను వేద, ప్రభంధము, అధ్యయనము, మూర్తులకు అలంకారము చేయడంలో నిష్ణాతులు. ఎన్నో ఉత్సవాలను భక్తుల సహాయంతో పూర్వ వైభవాన్ని సంతరించుకునేటట్లు చేశారు. అదే క్రమంగా పూర్వ వైభవాన్ని సంతరించుకుంటున్నది. అహోబిల నృసింహుని సుప్రభాత సుందర సేవలు, ఏకాంత సేవల వరకు సొగసులను నింపుకున్నది. నవరాత్రులు విశేష దినములలో అయ్యవారు, అమ్మవారు, అద్దాల మంటపంలో వింత వెలుగులు విరజిమ్ముతున్నారు. విజయదశమి, సంక్రాంతి పార్వేట ఉత్సవాలలో స్థానికులు, చెంచుల విన్యాసాలు, విల్లంబుల ప్రయోగాలు గ్రామీణ వాతావరణానికి అద్దం పడతాయి. ఆలయ విధులలో పూజ పునస్కారములలో తెలిసో తెలియకో జరిగిన శైతిల్యాలకు ప్రాయశ్చిత్తంగా, వర్చస్వంతంగా





క్షేత్రం విరాజిల్లడానికి పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. ఎన్నో నిత్య సేవలు, ఆర్జిత సేవలు, ఉత్సవాలు, అభిషేకాలు, వేదాంత ఘోషలు, ప్రభంధ పారాయణములు, కళ్యాణోత్సవములు, ఆలయపాలకులు అనితరసాధ్యంగా నిర్వహిస్తారు. తీర్థయాత్రలలో ప్రధానమయిన మండపం (తలనీలాలు), స్నానం దర్శనం మొదలయిన వాటికిక్కడ అవకాశమేర్పడింది. దిగువ అహోబిలం చేరుకుని, ప్రహ్లాదవరదుని సేవించుకొని ఇక్కడికి 8 కి.మీ దూరములోనున్న ఎగువ అహోబిలంలోని గుహాంతర్భాగాన నిలిచిన అహోబల నృసింహుని అర్చించుకొని భవనాశిని జలాలతో సేద తీర్చుకొని ఓర్పుతో క్రమంగా నవనారసింహ క్షేత్రాలను దర్శించుకొని ప్రహ్లాద బడిలో బండ మీద నిలిచి భాగవత సుందర జ్ఞాపకాలను పొంది ఉగ్రస్తంభ ప్రదక్షిణలతో పుణీతమై తీర్థయాత్రను ఫలవంతం చేసుకోవడానికి నేడు చక్కని అవకాశమున్నది.

## చరిత్ర

ఈ క్షేత్రాన్ని 1830ల్లో కాశీయాత్రచేసి దానిని గ్రంథస్థం చేసిన యాత్రాచరిత్రకారుడు ఏనుగుల వీరాస్వామయ్య తన కాశీయాత్రా చరిత్రలో వర్ణించారు. ఆయన వ్రాసిన ప్రకారం 1830 నాటికి ఎగువ అహోబిలానికి, దిగువ అహోబిలానికి నడుమ చీకటిగల అడవి ఉండేది. అప్పటికి ఈ స్థలం కుంభకోణం వద్దనుండే అహోబళం జియ్యరు వారి ఆధీనం. వారి ముద్రకర్త అహోబిలానికి రెండు క్రోసుల దూరానగల బాచపల్లెలో ఉండి ఈ స్థలాన్ని చూసుకునేవారు. ముద్రకర్త యెగువ, దిగువ స్థలాల్లో అర్చన చేసే అర్చకులిద్దరికీ అప్పుడప్పుడూ నెలకు రూ.6 చొప్పున జీతం ఇస్తూవుండేవారు. గుడి ఖర్చులకు జియ్యరు పంపే డబ్బు తప్ప మరే దారీ ఉండేది కాదు. హైదరాబాద్ రాజ్యపు దివాను పేష్కరు రాజా చందులాలా ఈ క్షేత్రానికి సంవత్సరానికి రూ. వెయ్యి చొప్పున ఇప్పించేవారు. దిగువ అహోబిలంలో కొన్ని పేదల గుడిసెలు ఉండేవని, ఎగువన అవీ లేవని, జలము రోగప్రదం కావడంతో మనుష్యులు నివసించేందుకు భయపడేవారని వ్రాశారు. ఫాల్గుణమాసంలో బ్రహ్మోత్సవాలు జరిగే రోజుల్లో 400 వరహాల హాశ్శీలు ఆదాయం వస్తూండేదని, దానిని కందనూరి నవాబు తీసుకుని గుడికి చేయాల్సిన సౌకర్యాల గురించి మాత్రం పట్టించుకునేవాడు కాదని వివరించారు. ఉప్పుతో సహా ఏమీ దొరకని ప్రాంతంగా ఉండేది. ఏవి కావాల్సినా బాచపల్లె నుంచి తెచ్చుకోవాల్సి వచ్చేది. అక్కడ ప్రతిఫలించియున్న పరమాత్మ చైతన్యము, స్వప్రకాశము చేత లోకులకు భక్తిని కలగజేయుచున్నది గాని, అక్కడ నడిచే యుపచారములు దానికి నేపాటికిన్నీ సహకారిగా నుండలేదు. అని ఆయన వ్రాశారు.%ళ3ర

## అహోబల మహత్యం

ఈ పుడమి మీద ఉన్న నాలుగు దివ్యమైన నరసింహ క్షేత్రాలలో అహోబిల క్షేత్రం ఒకటి. రాక్షసుడైన



హిరణ్యకశ్యపుని సంహరించడానికి తన భక్తుడైన ప్రహ్లాదుని రక్షించడానికి స్తంభమునందు, ఉద్భవించిన స్థలమే ఈ అహోబిలక్షేత్రము. ఈ స్థల పురాణం గురించి వ్యాస మహర్షి సంస్కృతంలో బ్రహ్మాండపురాణం అంతర్గతంలో 10 అధ్యాయాలు, 1046 శ్లోకములతో అహోబిలం గురించి వ్రాయబడింది.

## పార్వేట

అహోబిల స్వామి వారు తన పెళ్ళికి తానే స్వయంగా భక్తులను అహ్వాఇస్తానని అన్నారట. ఆరు వందల సంవత్సరాల క్రితం ఆ నాటి ప్రప్రథమ పీఠధి పతి శ్రీ శఠ గోప యతీంద్ర మహదేశికన్ వారు ఈ బ్రహోత్సవానికి శ్రీకారం చుట్టారు. ఆ నాటి నుండి ఈ నాటివరకు పర్వేట ఉత్సవాలు ఘనంగా 45 రోజుల పాటు జరగడం ఒక విశేషము. తిరుమలలో కూడా శ్రీ వారికి పార్వేట ఉత్సవాలు జరుగుతాయి. అటు పిమ్మట బ్రహ్మోత్సవాలు జరిగి గరుడోత్సవంతో అనగా మర్చి 17 న ఈ వేడుకలు పూర్తవుతాయి. అహోబిల స్వామి వారు తన వివాహ మహోత్సవానికి భక్తులను ఆహ్వానించడానికి అహోబిల పరిసర ప్రాంతంలో సుమారు 35 గ్రామాల్లో ఈ నలభైదు రోజులు సంచరిస్తాడు. పర్వేట ఉత్సవాలు ఈ గ్రామాలలో ఆ నలభైదు రోజులు జరుగుతాయి. ఈ నెలన్నర రోజులు అన్ని గ్రామాల్లో అందరికి పండగే. అన్ని వేడుకలె. స్వామి వారి పల్లకి మోసే బాధ్యత ఇక్కడి కొన్ని కుటుంబల వారికి తరతరాలుగా వంశ పారంపర్యంగా వస్తున్న ఒక సంప్రదాయము. సుమారు 120 మంది ఈ విధంగా స్వామి వారి సేవలో తరిస్తున్నారు.

## ఎగువ అహోబలము

ఎగువ అహోబిలంలో వేంచేసియున్న మూల విరాట్ కు ఉగ్రనరసింహస్వామి అహోబిల, అహోబల, నరసింహస్వామి, ఓబులేసుడు అని పిలుస్తారు. గరుడాద్రి, వేదాద్రి పర్వతముల మధ్యన ఈ ఎగువ అహోబిల ఆలయము ఉంది.

## దిగువ అహోబలము

శ్రీ వేంకటేశ్వర స్వామి ప్రతిష్ఠించిన లక్ష్మీనరసింహస్వామి వేంచేసినదే దిగువ అహోబిలం.అక్కడ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి

# యుగయుగాల నుండి అన్వేషణ.



మనిషి యుగయుగాలనుండి చేస్తున్నాడు, ఎడతెగని అన్వేషణ.
తనకు తెలియని దాన్ని గురించి తెలుసుకోవాలని ఒక పరిశోధన.
తన అంతరంగంలో దాగి ఉన్న విజ్ఞానాన్ని మధించాలని యోచన.
ఈ లోకంలో దాగి ఉన్న ఏదో ఒక మూల రహస్యం గురించి శోధన.
తెలుసుకున్న విషయాలతో, సరికొత్త అంశాలను చేశాడు సాధన.
ఆది నుంచి ఆధునిక మానవుడి వరకు అభివృద్ధికి మూలం అతని తపన.
మనిషి జ్ఞాన స్వరూపం గురించి వెతికి వెతికి వేసారిపోయాడు, మథనం.
సమస్యలు ,పరిష్కారం కోసం శోధనలు సాధనలతోనే మానవ కథనం.
నిన్ను గురించి నీవు తెలుసుకో! ఇదే నిజమైన పూర్తి జ్ఞాన స్వరూపం.
నీకు నీవే స్వయంగా గురువువు. గురువు కోసం ప్రత్యేకంగా వెతకకు.
లౌకికమైన పాఠాలు నీకు బడిలో నేర్పేది ఉపాధ్యాయులు , ఆచార్యులు.
ఆధ్యాత్మికమైన పరిజ్ఞానాన్ని నీకు అందించగలిగేది ఒక గురువు మాత్రమే.

ఎక్కడో ఉన్న విశాల విశ్వంలోని నక్షత్రాల గురించి చేయకు పదేపదే అన్వేషణ.
జనన మరణాల రహస్యం గురించి బాగుంటుంది మాట్లాడుకోవడం. చేయకు విశ్లేషణ.
కొన్ని విషయాలకు తెలియకపోవడమే మంచిది. ఇది కాలం తెలిపిన నిర్ధారణ.
భూ భ్రమణానికి , రేయింబవళ్లకు ఉన్న సంబంధాల గురించి చేయకు సాధన.
మునులకు యోగులకు అంతు పట్టని బ్రహ్మజ్ఞానం కోసం వలదు, శోధన.
సాధారణ మానవుని వలన తేలిక కాదు, కొన్ని కొన్ని రహస్యాల ఛేధన.
బ్రహ్మర్షులకి కూడా అంతగా వంట పట్టలేదు, వారు శోధించిన బ్రహ్మజ్ఞానం.
నచికేతుడికి కూడా ఎంతో కష్టం మీద సమవర్తి బోధించాడు, మరణ రహస్యం.
యుగయుగాలు జీవించిన అష్టావక్రునికి అంతుపట్టలేదు అతి కష్టమైన ఆత్మజ్ఞానం.
బాహ్యంలో వెతికితే ఏముంది? నీ చుట్టుపక్కల పరిసరాల సంశ్లేషణ తప్ప.
సముద్ర గర్భాన్ని మథించే ముందు, నీలోని మనసు స్వరూపాన్ని నీవు తెలుసుకో.
అనేక ప్రశ్నలకు సమాధానాన్ని అంతరంగంలోనే ఉంది కదా! వెదికి పట్టుకో!

రచన:ముక్కా సత్యనారాయణ
పెనుగంచిప్రోలు, ఎన్టీఆర్ జిల్లా


# కరిగే దీపం.



ప్రియా .నీ ..ఎడబాటుతో
నా హృదయ గాయాలు
నిన్ను చేరే గమ్యానికి
మార్గాలు కావాలి గాని...
జ్ఞాపకాలకు కాదు.
నువ్వు నా జ్ఞాపకమై....
నా జీవితంలో...
కొన్నిసార్లు ఆనందాన్ని ఇస్తే..
మరి కొన్నిసార్లు నీ...
జ్ఞాపకాలు....
వదలకుండా నన్ను
వెంటాడి.. వేటాడి...
కంటతడి పెట్టిస్తున్నాయి.
ప్రియా... ఒకనాటి మన
పరిచయం అవధులు లేని
అలలై... ఆనందాలు
అలుపెరగని ఆకాశమై...
ఆ ప్రేమ వర్షంలో...
తడిసిన మన హృదయాలు..
నేడు అవి గుర్తొస్తే...
నా జీవితం అడవి కాచిన
వెన్నెలై... నా గుండెను
చిదిమేశాయి.

శ్రీ భార్గవ్ సైదులు,
పెంచికల్ దిన్నె, సూర్యాపేట,
9989023822.

# ఆశ



ఆశతోటి జీవితం
అదే మనిషిని ముందుకు నడిపే శక్తి.


నిరాశ పడవద్దు,
ఎంత గాఢమైన చీకటి వచ్చినా
ఉషోదయం తప్పకుండా వస్తుంది.

నిరుత్సాహం మనసులోకి వస్తే
జీవితం నిజంగానే శూన్యంలా అనిపిస్తుంది,
కానీ అదే క్షణంలో
ఒక చిన్న ఆశ రేఖ కనిపిస్తే
అది వెలుగుగా మారుతుంది.

జీవితం అంటే పరీక్షల పరంపరే,
కానీ ఆశతో ఉన్నవాడు
ప్రతి పరీక్షను అవకాశంగా మార్చుకుంటాడు.

ఆశను పట్టుకో
జీవితం నిన్ను విడిచిపెట్టదు.

రామడుగు వేణుగోపాల్
దోహా ,
ఖతార్ ( మంథని )



# చెరిగిన కల



అనుకున్నదొకటి జరిగిందొకటి
ఏది మనచేతిలో లేనిది
అంతా పరిస్థితుల ప్రభావం
అనుభవించే నిండు జీవితం!

కన్నవాళ్ళ వత్తిడులు
కసాయి పోకడలు
కత్తికింద మెడలు
వెరసి వివాహబంధాలు!

కన్న కడుపు బంధాలు
కట్టుకున్నోడికి బంధీలు
ఇష్టంలేని సంబంధాలు
పగిలిపోయే అద్దాలు!

ఇష్టంలేని నిర్ణయాలు
విధివంచనకు బలయ్యేరు
విగతజీవులయ్యే వణితలు
సమాజంలో విధవలు!

జీవితమనేది ఒక్కసారే
యోచించి తీసుకొండి నిర్ణయాలు
వారి భవిష్యత్తుకు ఆనందాలు
ఇవే తల్లితండ్రులకు సూచనలు!

డా:ప్రసాదు యంవివి(సాదు)
కల్లూరు, ఖమ్మం జిల్లా.

# ఈపాదమే శరణు ఇందరికిని



నీ పాదకంజాల నెరనమ్మినాను
ఆపాదమే సురల కభయందించె

కొలిచె విశ్వమునిది నలగగనము తన్నె
పలువురికి శరణమిది పాపధ్వంస మెన్న
తలిచె సింధురమిది తెలివాక నెలవన్న
కులిశి గాలించెనిది కలుములకిది గిన్నె

ఇహపరార్ధద మిది ఈప్సిత మొసగు
అహమణ్చు కాలిది అభయమ్మొసగు
మహిమాన్వితమిది మహత్వము నిడు
నహల్యకు వరమిది సర్వభద్ర మిడు

బలితల మోపెనిది భృగు గర్వమూడ్చె
నలువ కడిగినదిది పొలపరుల గూల్చె
కలిని నిర్జించెనిది కాలమునుగొల్చె
పలువు రర్చింతురిది కైవల్య మిచ్చె

వదలించుకర్మాల భక్తునొనరించు
కొదలేనితపముల ఫలములందించు
పదములగొల్వ బ్రహ్మము గోచరించు
సదమల శంకరునకే కృపను నించు

రచన ::డాబ్బికార్ శంకర్ జీ
ఊరు::ఇబ్రాహీంపట్నం రంగారెడ్డి
చరవాణి::9160297956

# భగవద్గీత

## మూడవ అధ్యాయము

## కర్మ యోగము





1. అర్జున్ ఉవాచ:-
ఓ జనార్ధనా! కేశవా!కామ్య కర్మ కన్నా
బుద్ధి ప్రధానమని నీవు భావించినచో
ఎందుకు నన్ను ఇట్టి ఘోరమైన
యుద్ధంలో వినియోగిస్తున్నావు?

5. శ్రీ భగవానువాచ:-
ప్రతి మానవుడు భౌతిక ప్రకృతి వలన తాను పొందినటువంటి గుణము అనుసరించి కర్మచేయను కావున ఏది నువ్వు చేయకుండా ఎవరినో క్షణకాలము కూడా ఉండలేరు.

6. కర్మేంద్రియాలను నిగ్రహించినను మనసు ఇంద్రియార్థమునందు ఉంచువాడు
నిశ్చయముగామోసం చేసుకుంటూ
విధ్యాచారి అనబడును

9. విష్ణువు కొరకు యజ్ఞ రూపమున కర్మ చేయవలెను లేనిచో ఈ భౌతిక జగమున
కర్మబంధకారకము కాగలదు
నీవు చేయవలసిన ధర్మమును ఇష్టముతో చేయము నీవు బంధము నుండి విముక్తుడై
ఉండగలవు

11. యజ్ఞముచే సంతృప్తి చెందిన దేవతలు
మీకు ప్రియమును చేకూర్చును
ఆ విధముగా మానవులు దేవతల నడుమ
పరస్పర సహకారంచే శ్రేయస్సు కలగగలదు

12. దేవతలు యజ్ఞము చేత సంతృప్తి చెంది మీకు కావాల్సినవన్నీయు ఇచ్చుదురు. దేవతలకు అర్పించనివాడు, తాను మాత్రమే అనుభవించువాడు ఖచ్చితముగా చోరుడు( దొంగ )అగును

13. యజ్ఞమున సమర్పించిన ఆహారమును
స్వీకరించడం వలన భగవత్ భక్తులు సర్వ పాపముల నుండి విముక్తులగుదురు. తమ కొరకే ఆహారం సిద్ధం చేసుకున్నవారు కేవలం పాపమునే భుజించురు.

21. మహనీయులైన వ్యక్తి కార్యం చేయునో
వాటిని సామాన్య జనులు అనుసరిస్తారు. తన ఆదర్శ ప్రాయ కర్మ ద్వారా దేనిని అతడు ప్రమాణముగా నిర్ణయించడం ద్వారా లోకమంత అనుకరించును.

23. ఓ
పార్థా! ఒకవేళ నేను నా విద్యుక్త ధర్మాలను
శ్రద్ధగా నిర్వహింపనిచో
మనుషులు తప్పక
నా మార్గమనే అనుసరించును.

27. అహంకారంచే మోహము చేత చిక్కిన జీవాత్మ వాస్తవంగా ప్రకృతి త్రిగుణమునచే
నిర్వహించబడు కర్మలకు
తనను కర్తగా భావించును

30. ఓ అర్జునా! నన్ను గూర్చిన సంపూర్ణ జ్ఞానం కలవాడవై పలాపేక్ష మరియు
మోహమును
విడిచి కర్మలు అన్నింటిని నాకు సమర్పించి
బేలతనం వదిలి యుద్ధము చేయము.

35. పర ధర్మమును చక్కగా నిర్వహించడం కన్నా గుణ రహితమైన స్వధర్మంను ఆచరించుట ఉత్తమం. పరధర్మము హానికరమైనది. కావున స్వధర్మము నందు నాశనము కావటం కూడా ఉత్తమమైనదే.

37. ఓ అర్జునా! రజోగుణం చే ఉద్భవించి తదుపరి క్రోధముగా పరిణమించు కామమే దానికి కారణము. అదియే ఈ
ప్రపంచమునకు సర్వమును
కబళించునట్టి పాపభూయిష్ఠి శత్రువు కామమే

అని సాక్షాత్తు శ్రీ కృష్ణ భగవానులు
అర్జునుడితో పలికే
ఇద తృతీయ అధ్యాయం సమాప్తం
ఇద పఠనం పుణ్య ప్రాప్తిరస్తు....

(ఇంకా వుంది). నాలుగవ అధ్యాయము వచ్చేవారం

రచన:-
భగవాను శ్రీ కృష్ణ ఆనతితో
పరిమి వేంకట నారాయణ
కోదాడ 98484 32533.

# ప్రపంచం చింతలమయం..నీ చింతలను కూడా చేర్చకు



(The World has enough Sorrows..
Donµt Add Yourµs Too-Swamy Chinmayananda)

"ప్రపంచం అంతా చింతల మయం
నీ చింతలను కూడా చేర్చి..
దాన్ని మరింత చింతల మయం
చేయకు "- స్వామి చిన్మయానంద.

ప్రపంచం అనేక చింతలు..
బాధలతో నిండి ఉన్నది.
వాటిని ఎవరూ తీర్చలేరు.మరిన్ని
బాధలను అందులో చేరుస్తావెందుకు.?

ఇతరుల చింతలతో పోల్చితే
నీ సమస్యలెంత..? చింతలు
చికాకులకు చింతించక..
" చింతన" లతో తీర్చుకోలేవా..?

ఆలోచిస్తే..ప్రతి సమస్యకూ
ఒక సమాధానం లభిస్తుంది.
సమాధానం లేని ప్రశ్నే ఉండదు
జగాన. వెతకడమే ఆలస్యం.


చింతలు లేని జీవి..
సమస్యలు లేని జీవనం..
లేనే లేదు జగాన. సమస్యలను
మంచి " చింతన" తోటి ఎదుర్కొనాలి.

సమస్యలకు భయ పడి పారి పోతే
అవి..పెను భూతాలై ..వెంట పడతాయి.
భయ పెడతాయి. మరిన్ని
చింతలను సృష్టిస్తాయి..!

సావధానంగా ఆలోచించి
సమస్యలను సానుకూలంగా
పరిస్కరించు కోవడం..
మానవ కర్తవ్యం.! మానుష ధర్మం..!!


విజయకుమార్ గడియా
బెంగుళూరు.

# ధ్యానం దివ్యానందం



నీ చీకటి ఎదలో వెలుగుల జల్లులు కురవాలి
మనస్సు పాడే విషాద రాగంలో దివ్యానందం విరబూయాలి,,,,,,,
అనుభూతి కందని మనస్సు ఏకాగ్రతలో విశ్వశక్తి ప్రాణం పోయాలి,,,,,,,
మనస్సు లోని కల్మషమంతా కడిగివేసి ఆత్మానందం పొందాలి,,,,,,,
నీలోకి జీవం రాకడ పోకడలు తెరలు తెరలుగా కదలాడాలి,,,,,,
నీకున్న రుగ్మతలన్నీ ఉపశమనం పొంది తగ్గుముఖం పట్టాలి,,,,,,
ఆలోచనలు చేసే మేధస్సు దివ్య జ్ఞానంలో మునకలేయాలి,,,,,,,
ఆత్మ పరమాత్మలో లయమయ్యి సప్తస్వరాలు వినిపించాలి
నీ మనస్సులోని పిట్యూటరీ గ్రంథి చైతన్యమై దివ్యతేజస్సు పుష్పించాలి
నింగిలోని చంద్రుడు ఈ రేయి మొత్తం నీ మనస్సులో వెన్నెలలు కురిసి వెన్నముద్ద చేయాలి,,,,,,,
నీ మనస్సులోని ఉద్వేగాలన్నీ ఊరడిల్లి ప్రశాంత చిత్తం కావాలి,,,,,,,
నీ మనస్సు సమస్త మానవాళి పట్ల ద్వేషం వీడి ప్రేమసాగరం అవ్వాలి,,,,,,,
నీ హృదయం అమృతతుల్య దివ్యానుభూతిలో నర్తించాలి,,,,,
హృదయం దివ్యానందంలో జీవనసోయగాలు విరబూసిన స్వర్గతుల్యం అవ్వాలి,,,,,,,,
శరీరమంతా విశ్వశక్తి ప్రాకుతూ ప్రాణశక్తిని చైతన్యం చేయాలి,,,,,,
అందుకే గురువుల బోధనలలో ధ్యానం దివ్యానందం దివ్యగ్రంథాలు పఠించిన అనుభూతి అని,,,,,,,
అందుకే హృదయం ప్రేమమయం అయ్యి సమస్త ప్రాణికోటి నీలాగే భువిపై జీవించే హక్కు ఉందని గ్రహించు,,,,,,,,

అపరాజిత్
సూర్యాపేట



# శాంతి చేకూర్చు ప్రశాంత జీవనం

...............................
ఓం సహనవాతు అని
భద్రం కర్ణేభి శృణుయామ దేవా అని
లోకా సమస్తా సుఖినో భవంతు అని
మన సనాతన ధర్మం శాంతి శ్లోకాలను చెప్పి
ఆచరించిన మానసిక ప్రశాంతత
చేకూర్చునన్నది.
నేడో యుద్ధోన్మాద చర్యలతో
మారణహోమాలను
ఆధిపత్య పోరుకై చేస్తున్న దేశాలలో
బ్రతుకు భారమై
అప్పులనే గాక ఆస్తులను పోగొట్టుకుని
మానసిక వ్యథతో అశాంతి లేక అల్లాడే
ప్రజలే గాక
అసూయ ద్వేషాలతో
శరీరం బుద్బుధమని తెలిసినా
ధనార్జన కొరకై అర్రులు చాస్తు
సంతృప్తి చెందని ప్రజలు
మానసిక ప్రశాంతత
శాంతి ఏకాగ్రత వల్ల చేకూరి
సుఖ సంతోషాలతో
శతమానం భవతిగా జీవించ వచ్చునని
తెలుసుకుంటే
జీవితం సుఖమయం చెందును......!!

..........................
కవి మిత్ర, సాహిత్య రత్న
ఆచార్య అయ్యలసోమయాజుల ప్రసాద్.
(పుష్యమి)
విశాఖపట్నం



# జెమీసన్ ప్రవర్తనపై నెటిజన్ల ఫైర్

ఐపీఎల్ 2026 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ సంచలనం వైభవ్ సూర్యవంశీ ప్రతి మ్యాచ్‌లోనూ రికార్డుల వేట కొనసాగిస్తున్నాడు. అయితే దిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన లేటెస్ట్ మ్యాచ్‌లో 15 ఏళ్ల కుర్రాడికి ఒక చేదు అనుభవం ఎదురైంది. సాధారణంగా వికెట్ తీసినప్పుడు బౌలర్లు సంబరాలు చేసుకోవడం సహజమే కానీ దిల్లీ పేసర్ కైల్ జెమీసన్ మాత్రం హద్దులు దాటి ప్రవర్తించాడు. తనకంటే సగం వయసున్న వైభవ్‌ను అవుట్ చేసిన తర్వాత జెమీసన్ ఇచ్చిన అగ్రెసివ్ సెండ్ ఆఫ్ ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో పెద్ద దుమారం రేపుతోంది. ఒక చిన్న పిల్లాడిపై అంత కోపం చూపించాల్సిన అవసరం ఏముందని నెటిజన్లు జెమీసన్‌ను ఏకిపారేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ఇప్పుడు ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారింది. మ్యాచ్ రెండో ఓవర్‌లోనే ఈ డ్రామా చోటుచేసుకుంది. జెమీసన్ వేసిన నాలుగో బంతిని వైభవ్ అద్భుతమైన ఫోర్‌గా మలిచాడు. ఆ మరుసటి బంతికే జెమీసన్ ఒక పదునైన ఇన్ స్వింగింగ్ యార్కర్ వేశాడు. ఆ వేగాన్ని అంచనా వేయడంలో విఫలమైన వైభవ్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. వికెట్ పడగానే జెమీసన్ ఒక్కసారిగా వైభవ్ వైపు చూస్తూ గట్టిగా అరుస్తూ సెండ్ ఆఫ్ ఇచ్చాడు. ఒక సీనియర్ స్టార్ ప్లేయర్‌ను అవుట్ చేసిన రేంజ్‌లో జెమీసన్ ఇచ్చిన రియాక్షన్ చూసి స్టేడియంలో ఉన్న వారంతా షాక్ అయ్యారు. ఈ సీజన్‌లో అద్భుతమైన ఫామ్‌లో ఉన్న వైభవ్ కేవలం 4 పరుగులకే వెనుదిరగడం రాజస్థాన్ రాయల్స్‌కు గట్టి దెబ్బే అని చెప్పాలి. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు దిల్లీ క్యాపిటల్స్ పేసర్ కైల్ జెమీసన్‌కు బీసీసీఐ వార్నింగ్ ఇవ్వడంతో పాటు ఒక డెమెరిట్ పాయింట్‌ను విధించింది. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీని అవుట్ చేసిన తర్వాత జెమీసన్ అతనికి చాలా దగ్గరగా వెళ్లి అగ్రెసివ్‌గా ప్రవర్తించాడని ఐపీఎల్ అధికారిక ప్రకటనలో తెలిపింది. ప్రత్యర్థి ఆటగాడిని రెచ్చగొట్టేలా లేదా అవమానించేలా ప్రవర్తించడం ఐపీఎల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌లోని ఆర్టికల్ 2.5 ప్రకారం నేరం కావడంతో మ్యాచ్ రెఫరీ రాజీవ్ సేథ్ ఈ శిక్షను ఖరారు చేశారు. జెమీసన్ తన తప్పును ఒప్పుకోవడంతో పాటు ఈ జరిమానాను అంగీకరించినట్లు సమాచారం. భారత మాజీ క్రికెటర్ ప్రియాంక్ పాంచల్ ఈ ఘటనపై సోషల్ మీడియా వేదికగా స్పందించారు. 31 ఏళ్ల కైల్ జెమీసన్ ఒక 15 ఏళ్ల పిల్లాడిని అవుట్ చేసి అలా ప్రవర్తించడం అస్సలు చూడముచ్చటగా లేదని మండిపడ్డారు. అది అనవసరమైన రియాక్షన్ అని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అయితే జెమీసన్‌లో ఉన్న ఆ కసిని చూస్తుంటే వైభవ్ అంటే ప్రత్యర్థుల్లో ఎంత భయం మొదలైందో అర్థమవుతోందని పాంచల్ కౌంటర్ వేశారు. ఒక చిన్న పిల్లాడు కూడా ఇంటర్నేషనల్ స్టార్లను వణికిస్తున్నాడనడానికి జెమీసన్ రియాక్షనే నిదర్శనమని క్రికెట్ ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ రెండు అరుదైన ప్రపంచ రికార్డులను అందుకునే అవకాశాన్ని తృటిలో కోల్పోయాడు. టీ20 క్రికెట్‌లో తక్కువ బంతుల్లో 100 సిక్సర్లు బాదిన కీరన్ పొలార్డ్ రికార్డును బద్దలు కొట్టడానికి వైభవ్‌కు కేవలం ఒక్క సిక్సర్ మాత్రమే కావాలి. అలాగే 20 ఏళ్ల వయసు కంటే ముందే 100 టీ20 సిక్సర్లు కొట్టిన మొదటి ప్లేయర్‌గా చరిత్ర సృష్టించే ఛాన్స్ కూడా జెమీసన్ వల్ల మిస్సయ్యింది. ఈ సీజన్ లో ఇప్పటికీ 10 మ్యాచ్‌ల లో 404 పరుగులు చేసిన వైభవ్ సగటు 40.40 గా ఉండగా స్ట్రైక్ రేట్ ఏకంగా 237.64 గా ఉండటం విశేషం. ఇందులో ఒక సెంచరీ, రెండు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. వైభవ్ త్వరగానే అవుట్ అయినా రాజస్థాన్ కెప్టెన్ రియాన్ పరాగ్ మాత్రం తన బ్యాట్?కు పని చెప్పాడు. ఈ సీజన్ లో వరుస వైఫల్యాలతో విమర్శలు ఎదుర్కొన్న పరాగ్ దిల్లీ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. కేవలం 50 బంతుల్లోనే 90 పరుగులు చేసి తన విమర్శకుల నోళ్లు మూయించాడు. ధ్రువ్ జురెల్ (40) తో కలిసి నాలుగో వికెట్‌కు 102 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. పరాగ్ ఇన్నింగ్స్‌లో భారీ సిక్సర్లు, ఫోర్లు ఉండటంతో రాజస్థాన్ రాయల్స్ పటిష్ట స్థితికి చేరుకుంది. బ్యాటింగ్‌లో రాణించినప్పటికీ రియాన్ పరాగ్ ఒక వివాదంలో చిక్కుకున్నాడు. డ్రెస్సింగ్ రూమ్ లో కూర్చుని వ్యాపింగ్ చేస్తూ కెమెరాకు దొరికిపోవడంతో బీసీసీఐ సీరియస్ అయ్యింది. నిబంధనలను ఉల్లంఘించినందుకు పరాగ్ మ్యాచ్ ఫీజులో 25 శాతం జరిమానా విధించింది. మైదానం లోపల క్రమశిక్షణ తప్పడంపై బోర్డు ఆగ్రహం వ్యక్తం చేసింది. అయితే ఆ వివాదాన్ని పక్కన పెట్టి పరాగ్ ఈ మ్యాచ్‌లో హాఫ్ సెంచరీ సాధించడం టీమ్‌కు కలిసొచ్చింది. చివర్లో డోనోవన్ ఫెరీరా కేవలం 14 బంతుల్లోనే 47 పరుగులు చేయడంతో రాజస్థాన్ 20 ఓవర్లలో 225/6 భారీ స్కోర్ సాధించింది. కానీ ఆ తరువాత బౌలర్లు వికెట్లు తీయకపోవడంతో దిల్లీ గెలిచింది.



## చెపాక్‌లో ముంబై చిత్తు.. చెన్నైహిస్టారికల్ విక్టరీ



టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ముంబై ఇండియన్స్‌కు ఆదిలోనే షాక్ తగిలింది. చెన్నై బౌలర్లు అన్షుల్ కంబోజ్ (3 వికెట్లు), నూర్ అహ్మద్ (2 వికెట్లు) అద్భుతంగా బౌలింగ్ చేయడంతో ముంబై నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 159 పరుగులు మాత్రమే చేయగలిగింది. నమన్ ధీర్ (57) ఒంటరి పోరాటం చేసినా, మిగతా బ్యాటర్ల నుంచి సహకారం లభించలేదు.

రుతురాజ్ -- కార్తీక్ శర్మ విధ్వంసం

160 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన చెన్నైకి కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ అద్భుతమైన ఆరంభాన్ని ఇచ్చాడు. 67 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన రుతురాజ్, యువ బ్యాటర్ కార్తీక్ శర్మ (54 నాటౌట్)తో కలిసి ముంబై బౌలర్లను దీటుగా ఎదుర్కొన్నాడు. వీరిద్దరూ రెండో వికెట్‌కు అజేయంగా 98 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి, మరో 11 బంతులు మిగిలి ఉండగానే జట్టును విజయతీరాలకు చేర్చారు.

ఈ విజయంతో ఐపీఎల్ చరిత్రలో ముంబై ఇండియన్స్‌ను 20 సార్లు ఓడించిన ఏకైక జట్టుగా సీఎస్‌కే అరుదైన మైలురాయిని చేం కుంది. ఈ ఓటమితో ముంబై ప్లేఆఫ్ అవకాశాలు మరింత క్లిష్టంగా మారగా, సీఎస్‌కే తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంది.

## మైదానంలో తిలక్ వర్మకు గాయం.. బంతి తగిలి ఎగిరిపడ్డ ఖరీదైన వాచ్

ముంబై ఇండియన్స్ ఇన్నింగ్స్ 12వ ఓవర్‌లో ఒక ఆసక్తికరమైన , బాధాకరమైన ఘటన చోటుచేసుకుంది. సీఎస్‌కే బౌలర్ జేమీ ఓవర్టన్ వేసిన వేగవంతమైన బంతిని తిలక్ వర్మ స్కూప్ షాట్ ఆడే ప్రయత్నం చేశాడు. అయితే టైమింగ్ మిస్ అవ్వడంతో బంతి నేరుగా తిలక్ ఎడమ చేతి మణికట్టుకు బలంగా తగిలింది.

ఎగిరిపడ్డ హూప్ బ్యాండ్

బంతి తగిలిన వేగానికి తిలక్ చేతికి ఉన్న ఖరీదైన హూప్ ఫిట్‌నెస్ బ్యాండ్ ఒక్కసారిగా ఊడిపోయి దూరంగా పడిపోయింది. ఈ బ్యాండ్ కేవలం వాచ్ మాత్రమే కాదు, ఇది అథ్లెట్ల హృదయ స్పందన రేటు, నిద్ర ,రికవరీని ట్రాక్ చేసే అత్యాధునిక పరికరం. దీని ధర, సబ్‌స్క్రిప్షన్ విలువ వేలల్లో ఉంటుందని తెలిసి నెటిజన్లు ఆశ్చర్యపోతున్నారు.

వాచ్ పడిపోయిన ఘటన జరిగిన రెండు బంతులకే తిలక్ వర్మ పెవిలియన్ చేరాడు. ఆ దెబ్బ ప్రభావమో లేక ఏకాగ్రత దెబ్బతిందో కానీ, కేవలం 5 పరుగులు మాత్రమే చేసి నూర్ అహ్మద్ బౌలింగ్‌లో అవుట్ అయ్యాడు. ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 159 పరుగులు చేయగా, చెన్నై జట్టు సునాయాసంగా లక్ష్యాన్ని ఛేదించింది. రుతురాజ్ గైక్వాడ్ (67 నాటౌట్), కార్తీక్ శర్మ (54 నాటౌట్) అద్భుత ఇన్నింగ్స్ ఆడి ముంబైని చిత్తు చేశారు.

బంతి తగిలిన వెంటనే తిలక్ వర్మ నొప్పితో విలవిలలాడిపోయాడు. వెంటనే ముంబై ఫిజియో మైదానంలోకి వచ్చి అతనికి ప్రాథమిక చికిత్స అందించారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా షేర్ అవుతోంది. ముంబై ఇండియన్స్ ఇప్పటికే కష్టాల్లో ఉన్న తరుణంలో, కీలక బ్యాటర్ తిలక్ వర్మకు గాయం కావడం అభిమానులను ఆందోళనలో పడేసింది.



## మీరు చదివే ప్రతిదానిని నమ్మకండి


### క్రీడా వ్యాఖ్యాత యెషా సాగర్

గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ఒక యువ క్రికెటర్ మరియు మహిళా యాంకర్ మధ్య ప్రేమ వ్యవహారం నడుస్తోందని, అందులో ఆ క్రికెటర్ ఆమెను తీవ్రంగా నియంత్రిస్తున్నాడని వార్తలు గుప్పుమన్నాయి. జర్నలిస్ట్ అభిషేక్ త్రిపాఠి చేసిన కొన్ని పరోక్ష వ్యాఖ్యలు ఈ వివాదానికి ఆజ్యం పోశాయి. అధికారికంగా పేర్లు వెల్లడించనప్పటికీ, నెటిజన్లు మాత్రం ఆ జంట సమీర్ రిజ్వీ, యెషా సాగర్ అని ఒక నిర్ణయానికి వచ్చేశారు. సమీర్ రిజ్వీ తనపై మత మార్పిడి కోసం ఒత్తిడి చేస్తున్నాడని, క్రీడా వ్యాఖ్యాతగా పని చేస్తున్న సమయంలో ఇతర క్రికెటర్లతో షేక్ హ్యాండ్ చేయకుండా కేవలం నమస్కారం మాత్రమే చేయాలని షరతులు విధించాడని వార్తలు వచ్చాయి. అంతేకాకుండా, ఆమె సామాజిక మాధ్యమ ఖాతాల నుంచి కొన్ని రకాల ఫొటోలను తొలగించాలని కూడా ఒత్తిడి తెచ్చినట్లు ప్రచారం జరిగింది. ఇవి అత్యంత సున్నితమైన అంశాలు కావడంతో ఈ వివాదం పెద్ద ఎత్తున చర్చనీయాంశమైంది. ఈ వివాదం మరింత ముదురుతుండటంతో యెషా సాగర్ తన సోషల్ మీడియా వేదికగా ఒక రహస్య సందేశాన్ని పంచుకున్నారు. "సోషల్ మీడియాలో మీరు చూసే లేదా చదివే ప్రతిదానిని నమ్మకండి" అని ఆమె పేర్కొన్నారు. దీని ద్వారా సమీర్ రిజ్వీతో తనపై వస్తున్న ఆరోపణలను ఆమె పరోక్షంగా ఖండించారు. అయితే, సమీర్ రిజ్వీ ఇప్పటివరకు ఈ విషయంపై ఎలాంటి ప్రకటన చేయలేదు. ఇరు పక్షాలు ప్రస్తుతం ఈ సున్నితమైన అంశంపై మౌనాన్ని పాటిస్తున్నాయి. యెషా సాగర్ ప్రముఖ క్రీడా వ్యాఖ్యాత, మోడల్. పంజాబ్‌లోని లూధియానాలో జన్మించిన ఆమె, ఉన్నత చదువుల కోసం కెనడా వెళ్లారు. తొలుత పంజాబీ మ్యూజిక్ వీడియోల ద్వారా గుర్తింపు పొందిన ఆమె, తర్వాత క్రీడా రంగంపై ఆసక్తితో వ్యాఖ్యాతగా మారారు. గ్లోబల్ టీ20 కెనడా, యూపీ టీ20 లీగ్, మహిళా ప్రీమియర్ లీగ్ వంటి వేదికలపై ఆమె పనిచేశారు. నివేదికల ప్రకారం, యూపీ టీ20 లీగ్ సమయంలో సమీర్ రిజ్వీతో ఆమెకు పరిచయం ఏర్పడింది. ప్రస్తుత ఐపీఎల్ 2026 సీజన్‌లో సమీర్ రిజ్వీ ఢిల్లీ క్యాపిటల్స్ తరపున అద్భుతంగా రాణిస్తున్నారు. ఇప్పటివరకు ఆడిన 7 ఇన్నింగ్స్‌ల్లో 149.28 స్ట్రైక్ రేట్‌తో 209 పరుగులు చేశారు. గతంలో చెన్నై సూపర్ కింగ్స్ తరపున ఆడినప్పటికీ, ఈ ఏడాది ఢిల్లీ జట్టులో ఆయన కీలక ఆటగాడిగా



## గాయం కారణంగా శివం మావి సీజన్ మొత్తానికి దూరం

ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ 2026 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫాస్ట్ బౌలింగ్ విభాగానికి పెద్ద లోటు ఏర్పడింది. యువ పేసర్ శివం మావీ గాయం కారణంగా టోర్నీలోని మిగిలిన మ్యాచ్‌ల నుంచి తప్పుకున్నాడు. ఈ సీజన్‌లో హైదరాబాద్ బౌలింగ్ దళంలో మావీ కీలక పాత్ర పోషిస్తారని అందరూ భావించారు. అయితే, దురదృష్టవశాత్తు వరుస గాయాల సమస్యల వల్ల ఆయన ఈ ఏడాది ఒక్క మ్యాచ్ కూడా ఆడలేకపోయాడు. కీలక సమయంలో ప్రధాన బౌలర్ దూరం కావడం జట్టు వ్యూహాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. శివం మావీ టోర్నీ నుంచి వైదొలగడానికి ప్రధాన కారణం ఆయనకు గజ్జల గాయం అయింది. టోర్నమెంట్ ప్రారంభం నుంచే ఈ సమస్య ఆయన్ని వేధిస్తోంది. జాతీయ క్రికెట్ అకాడమీలో చికిత్స పొంది, ఫిట్నెస్ పరీక్షలకు హాజరైనప్పటికీ, మైదానంలోకి దిగే స్థాయిలో ఆయన కోలుకోలేకపోయాడు. వైద్య బృందం ఆయనకు పూర్తి విశ్రాంతి అవసరమని సూచించడంతో, ఈ సీజన్ నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. మ్యాచ్ విన్నర్‌గా పేరున్న మావీ ఇలా అర్ధాంతరంగా వైదొలగడం ఫ్రాంచైజీని నిరాశకు గురిచేసింది. మావీ స్థానాన్ని భర్తీ చేయడానికి సన్‌రైజర్స్ యాజమాన్యం వేగంగా పావులు కదిపింది. ఇటీవల ముగిసిన అండర్-19 ప్రపంచ కప్‌లో భారత్ తరపున అద్భుత ప్రదర్శన చేసిన 18 ఏళ్ల యువ ఆల్‌రౌండర్ ఆర్‌ఎస్ అంబరీష్‌ను జట్టులోకి ఆహ్వానించింది. ప్రపంచ కప్ గెలిచిన



భారత జట్టులో సభ్యుడైన అంబరీష్, తన పదునైన బౌలింగ్‌తో ప్రత్యర్థి బ్యాటర్లను వణికించాడు. యువ ప్రతిభను ప్రోత్సహించడంలో ముందుండే హైదరాబాద్ ఫ్రాంచైజీ, అంబరీష్‌ను ఎంపిక చేయడం ద్వారా జట్టు సమతుల్యతను కాపాడుకోవాలని చూస్తోంది. ఆర్‌ఎస్ అంబరీష్ కేవలం బౌలర్ మాత్రమే కాదు, బ్యాట్‌తోనూ రాణించగల సత్తా ఉన్న ఆటగాడు. అండర్-19 ప్రపంచ కప్‌లో 11 వికెట్లు తీసి అత్యధిక వికెట్లు పడగొట్టిన భారత బౌలర్లలో ఒకరిగా నిలిచాడు. బంతిని రెండు వైపులా స్వింగ్ చేయడంలో ఇతను దిట్ట. అంతేకాకుండా, లోయర్ ఆర్డర్‌లో వచ్చి భారీ షాట్లు ఆడగల సామర్థ్యం అంబరీష్ సొంతం. మావీ స్థానాన్ని భర్తీ చేయడమే కాకుండా, జట్టులో కొత్త ఉత్సాహాన్ని నింపడానికి ఇతడి రాక దోహదపడుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. గాయాల సమస్యలు ఉన్నప్పటికీ, ఈ సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ అప్రతిహత విజయాలతో దూసుకుపోతోంది. వరుసగా ఐదు విజయాలను నమోదు చేసిన హైదరాబాద్, ప్రస్తుతం 9 మ్యాచ్‌ల్లో 12 పాయింట్లతో పట్టికలో మూడో స్థానంలో ఉంది. ఇదే జోరును కొనసాగించి ప్లేఆఫ్ బెర్త్ ఖరారు చేసుకోవడమే లక్ష్యంగా జట్టు ముందుకు సాగుతోంది. కొత్తగా చేరిన అంబరీష్ ఐపీఎల్ ఒత్తిడిని అధిగమించి రాణిస్తే, ఈసారి హైదరాబాద్ మూడో టైటిల్ సాధించడం ఖాయంగా కనిపిస్తోంది.

## వైభవ్ సూర్యవంశీని ఐపీఎల్ నుంచి తొలగించాలి

### ఐపీఎల్ నుంచి తొలగించాలని ఓ యాక్టివిస్ట్ డిమాండ్

రాజస్థాన్ రాయల్స్ టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీని వెంటనే ఐపీఎల్ నుంచి తొలగించాలని ఓ యాక్టివిస్ట్ డిమాండ్ చేశాడు. లేకపోతే రాజస్థాన్ రాయల్స్ యాజమాన్యంపై పోలీసులకు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించాడు. 15 ఏళ్ల పిల్లాడు ప్రొఫెషనల్ క్రికెట్ ఆడకూడదని, ఇలా చేయడం చైల్డ్ లేబర్ కిందకు వస్తుందని పేర్కొన్నాడు. వైభవ్ సూర్యవంశీ క్రికెట్‌ను పక్కనపెట్టి చదవుకోవాలని హితవు పలికాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. అయితే 12 ఏళ్ల వయసు నుంచే వైభవ్ సూర్యవంశీ ప్రొఫెషనల్ క్రికెట్ ఆడుతున్నాడు. బిహార్ తరపున 12 ఏళ్ల వయసులోనే దేశవాళీ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసి ఈ ఘనత సాధించిన అతిపిన్న వయస్కుడిగా వరల్డ్ రికార్డ్ నమోదు చేశాడు. ఆ తర్వాత భారత అండర్ 19 జట్టుకు ఎంపికైన వైభవ్.. ఆసియా రైజింగ్ స్టార్స్ టోర్నీలో కూడా బరిలోకి దిగాడు. అండర్ 19 ప్రపంచకప్ ఆడి భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. 14 ఏళ్ల వయసులో ఐపీఎల్‌లోకి అరంగేట్రం చేయడంతో పాటు 35 బంతుల్లోనే సెంచరీబాది ఈ ఘనతను అందుకున్న పిన్న వయస్కుడిగా చరిత్రకెక్కాడు. ఇటీవలే 15వ జన్మదినం జరుపుకున్న వైభవ్ సూర్యవంశీ.. ఐపీఎల్ 2026 సీజన్‌లో దుమ్మురేపుతున్నాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై 36 బంతుల్లోనే సెంచరీ బాదాడు. 10 మ్యాచ్‌ల్లో 404 పరుగులు చేసి అత్యధిక పరుగుల బ్యాటర్ల జాబితాలో టాప్ 4లో కొనసాగుతున్నాడు. ప్రస్తుతం వైభవ్ సూర్యవంశీ టాక్ ఆఫ్ ది నేషన్‌గా మారాడు. అతను ఆడినా.. విఫలమైనా దేశం మొత్తం చర్చించుకుంటున్నారు. ఐకాన్ ప్లేయర్‌గా ఎదిగిన వైభవ్ సూర్యవంశీపై కన్నడ టీవీ ప్రోగ్రామ్‌లో యాక్టివిస్ట్‌గా పరిచయం చేసుకున్న వ్యక్తి సంచలన వ్యాఖ్యలు చేశాడు. వైభవ్‌ను ఐపీఎల్ నుంచి తొలగించి స్కూల్‌కు పంపాలని డిమాండ్ చేశాడు. లేదంటే లేబర్ చైల్డ్ యాక్ట్ కింద వేస్తానని హెచ్చరించాడు. భారత బాల కార్మిక నిరోధక సవర్ణ చట్టం 2016 ప్రకారం.. 14 ఏళ్ల కంటే తక్కువ వయసు ఉన్న పిల్లలతో పని చేయించకూడదు. అయితే సాధారణంగా బాల క్రీడాకారులను చైల్డ్ లేబర్‌గా పరిగణించరు. వారి ప్రతిభను ప్రోత్సహిస్తారు. క్రికెట్ ఒక్కటే



కాదు ఇతర క్రీడల్లోనూ 10 ఏళ్ల వయసులోనే ఆడటం మొదలు పెడుతారు. వైభవ్ సూర్యవంశీ ప్రతిభను కేంద్ర ప్రభుత్వం కూడా గుర్తించింది. ప్రధాన్ మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్‌తో సత్కరించింది. కాబట్టి సెన్సేషన్ కోసం సదరు యాక్టివిస్ట్ ఈ వ్యాఖ్యలు చేశాడని నెటిజన్లు కొట్టిపారేస్తున్నారు.

Edited, Published and Owned by Baddala LaKshmi Narayana, and Printed at BADDAL Publications, #B.No.28/07, R.G.K. Apartments, Bellary Road, Kurnool - 518 003. A.P.
Editor Baddala Lakshmi Narayana, Redg. No. APTEL/2011/40367. chattamnews@gmail.com. baddalpublications@gmail.com. Cell: 916000 3999 / 4999 / 5999